తెలుగు ప్రజల గుండెచప్పుడు
# అక్షరమేధ 24/7
తెలుగు దినపత్రిక
MEDHA TODAY

హైదరాబాద్ సంపుటి : 3 సంచిక : 212 పేజీలు : 8 బుధవారం 10 జూలై 2024 చీఫ్ ఎడిటర్ : ఎం శ్రీనివాస్ వెల : 4/-

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో మరో ఇద్దరి అరెస్ట్

- అరెస్టయిన ఇద్దరు నిందితుల్లో ఒకరు నీట్ అభ్యర్థి కాగా, మరొకరు మరో నీట్ అభ్యర్థి తండ్రి
- నీట్ పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం
- పరీక్ష నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నందున రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని 38 మంది అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్




## మనీలాండరింగ్ కేసులో సత్యేంద్ర జైన్‌కు బెయిల్ నిరాకరణ

- వైద్య కారణాల రీత్యా తనకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయాలని సత్యేంద్ర జైన్ కోరినప్పటికీ తోసిపుచ్చిన కోర్టు
- అవినీతి నిరోధక చట్టం కింద 2017లో సత్యేంద్ర జైన్‌పై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు





## సోకాల్డ్ మేధావులెక్కడ?

- డీఎస్సీ అభ్యర్థుల అరెస్ట్‌లు, అక్రమ కేసులపై కేటీఆర్ ఆగ్రహం
- అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా?
- తొలి కేబినెట్‌లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట తొమ్మిది నెలలు కావస్తోన్న ఏమైంది
- లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా
- నిరుద్యోగులను రెచ్చగొట్టి మీరు కొలువుదీరితే సరిపోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ?

అక్షర మేధ న్యూస్ హైదరాబాద్

డీఎస్సీ వాయిదా వేయాలంటూ, పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆందోళన చేస్తున్న అభ్యర్థులపై అక్రమ కేసులు, నిర్బంధం, అరెస్ట్ చేయటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ అని చెప్పి ఇప్పుడు వారిని దగా చేస్తారా? అని - మిగతా3లో

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు.. ఇంకా.. కుట్రలు

- బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలు చేస్తున్నాయని మండిపాటు
- త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయని వెల్లడి
- పార్టీ కోసం కష్టపడేవారికి పదవులు ఇవ్వాలని వ్యాఖ్య
- కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ఉసురు తగిలిందన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకోలేదా? అని ప్రశ్న
- బీఆర్ఎస్ బలహీనపడినప్పుడు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందుతారని విమర్శ
- డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే వాయిదా వేయాలని రాజకీయం చేస్తున్నారు
- పేద విద్యార్థులు దీక్ష చేస్తుంటే మీరెందుకు చేయరని నిలదీత
- రంగా బిల్లాలు 15 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేయాలని సవాల్




అక్షర మేధ న్యూస్ మహబూబ్‌నగర్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొంతమంది నాయకులు ఇంకా కాంగ్రెస్ పడిపోవాలని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఏర్పడిన నెల రోజులకే... కూలిపోతుందని కేసీఆర్ అనలేదా? అని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్‌లోని ఏఎస్ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధుల సభలో సీఎం మాట్లాడుతూ... త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలనే ఎంపీటీసీలుగా, సర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల నామినేటెడ్ పోస్టుల్లో నిజమైన పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగిందన్నారు. పార్టీ కోసం కష్టపడేవారికి పదవులు ఇవ్వాలన్నారు. వారికి ఇస్తేనే తాము ఇక్కడ కూర్చున్నామని వ్యాఖ్యానించారు. పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తామని పునరుద్ఘాటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ - మిగతా3లో

## మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్‌లో ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం

- ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సిరాజ్
- హైదరాబాద్ పరిసరాల్లో ఇంటి స్థలం గుర్తించాలని ఆదేశాలు
- టీ ప్రపంచకప్ సాధించిన టీమ్‌లో సిరాజ్

అక్షర మేధ న్యూస్ హైదరాబాద్

భారత క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు హైదరాబాద్ నగరంలో ఇంటి స్థలం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని సిరాజ్ ఈ రోజు మర్యాదపూర్వకంగా కలిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా క్రికెటర్‌కు ఇంటి స్థలంపై ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇంటి స్థలం గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.





## హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి




- కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చిందని విమర్శ
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీ పడింది
- కల్యాణలక్ష్మి, వృద్ధులకు పెన్షన్ వంటి హామీలను అమలు చేయలేదన్న కేంద్రమంత్రి
- ఆర్ఆర్ ట్యాక్స్ విధించి రాహుల్ గాంధీ పర్యటనలకు ఖర్చు చేస్తున్నారని ఆరోపణ
- తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధించి... రాహుల్ గాంధీ పర్యటనల కోసం ఆ పన్నులు ఉపయోగిస్తున్నారు

అక్షర మేధ న్యూస్ హైదరాబాద్

అధికారంలోకి వచ్చాక మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, ఈ లెక్కన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతి మహిళకు రూ.20 వేలు బాకీ పడ్డారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వద్ద బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని ఎన్నో హామీలు ఇచ్చిందని విమర్శించారు. వృద్ధులకు - మిగతా3లో



## చిన్న పిల్లలు చనిపోతున్నారు.. దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా

- గత 40-50 సంవత్సరాల నుంచి భారతదేశం ఈ క్రూరత్వాన్ని ఎదుర్కొంటోంది
- ఉగ్రవాదం అనేది ఎంతో భయంకరమైంది
- యుద్ధమైనా, ఘర్షణలైనా, ఉగ్రదాడులైనా.. మానవత్వంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణనష్టం జరిగినప్పుడు ఎంతో బాధ కలుగుతుంది
- అమాయక పిల్లలు చనిపోవడం చూస్తే గుండె తరుక్కుపోతుంది..
- ఆ బాధ మాటల్లో వర్ణించలేనిది
- శాంతి పునరుద్ధరణ కోసం అన్ని విధాల సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉంది

# గులాబీ కలిసొస్తున్న కాలం

- కేసీఆర్‌కు మంచి రోజులు వస్తున్నట్లే కనిపిస్తున్నాయి
- కేసీఆర్‌కు కష్ట సమయంలో చంద్రబాబు అనుకోకుండా ఇచ్చిన తెలంగాణలో రీ ఎంట్రీ సానుకూలంగా మారనుందన్న కామెంట్స్
- అనుకోకుండానో, కావాలనో టీడీపీ అధినేత చంద్రబాబు తిరిగి తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని భావించడం కొంత కలసి వచ్చే అంశంగానే చూస్తున్నారు.




అక్షర మేధ న్యూస్ హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు మంచి రోజులు వస్తున్నట్లే కనిపిస్తున్నాయి. కేసీఆర్‌కు కష్ట సమయంలో చంద్రబాబు అనుకోకుండా ఇచ్చిన తెలంగాణలో రీ ఎంట్రీ సానుకూలంగా మారనుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇప్పటి వరకూ కేసీఆర్ కు కొంత వ్యతిరేకత తెలంగాణలో కనిపిస్తుందన్న విశ్లేషణలు వెలువడుతున్న నేపథ్యంలో అనుకోకుండానో, కావాలనో టీడీపీ అధినేత చంద్రబాబు తిరిగి తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని భావించడం కొంత కలసి వచ్చే అంశంగానే చూస్తున్నారు. ఇప్పటి వరకూ కొంత వ్యతిరేకత ఉన్న తెలంగాణ ప్రజల్లో మళ్లీ ఏకం కావడానికి చంద్రబాబు ఎంట్రీ దోహదపడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయినప్పటికీ ఆంధ్రప్రదేశ్ నేతలను తమ లీడర్లుగా చూసేందుకు తెలంగాణ ప్రజలు ఇష్టపడరు. అది చంద్రబాబు అయినా.. జగన్ అయినా సరే.. - మిగతా3లో

# చిన్న పిల్లలు చనిపోతున్నారు..

# దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా

తన రష్యా పర్యటనలో భాగంగా.. ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్రవాదంపై నిప్పులు చెరిగారు. గత 40-50 సంవత్సరాల నుంచి భారతదేశం ఈ క్రూరత్వాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. ఉగ్రవాదం అనేది ఎంతో భయంకరమైందని చెప్పారు. అందుకే.. మాస్కోలో గానీ, డాగేస్తాన్‌లో గానీ ఉగ్ర సంఘటనలు జరిగినప్పుడు.. ఆ బాధ ఎంత తీవ్రమైందో తాను అర్థం చేసుకోగలనని పేర్కొన్నారు.



యుద్ధమైనా, ఘర్షణలైనా, ఉగ్రదాడులైనా.. మానవత్వంపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాణనష్టం జరిగినప్పుడు ఎంతో బాధ కలుగుతుందని ప్రధాని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా.. అమాయక పిల్లలు చనిపోవడం చూస్తే గుండె తరుక్కుపోతుందని, ఆ బాధ మాటల్లో వర్ణించలేనిదని తెలిపారు. దీనిపై ఇదివరకే మీతో (పుతిన్‌ని ఉద్దేశిస్తూ) చర్చించానని ఆయన గుర్తు చేశారు. తాను అన్ని రకాల ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నానని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. ఇదే సమయంలో ఉక్రెయిన్‌తో యుద్ధం అంశాన్ని తెరమీదకి తీసుకొచ్చారు. ఎలాంటి సమస్యలైనా పరస్పర దాడులతో, యుద్ధంతో పరిష్కరించలేమని.. చర్యలు, దౌత్యమే మార్గాలని సూచించారు.


**ఉక్రెయిన్‌తో యుద్ధంపై మోదీ**

"ఉక్రెయిన్ యుద్ధంపై ఓపెన్ మైండ్‌తో చర్చించడం సంతోషంగా ఉంది. యుద్ధంపై ఒకరి ఆలోచనలు మరొకరు గౌరవంగా విన్నాం. శాంతి పునరుద్ధరణ కోసం అన్ని విధాల సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. ఇందుకు భారత్ కట్టుబడి ఉందని ప్రపంచానికి హామీ ఇస్తున్నాను" అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో.. గత ఐదేళ్లలో ప్రపంచం ఆహారం, ఇంధనం, ఎరువుల సంక్షోభాన్ని ఎదుర్కొంటే.. భారత్-రష్యా స్నేహం, ఇరుదేశాల మధ్య సహకారం వల్ల భారత్‌లోని రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదని అన్నారు. భారత్-రష్యా మధ్య ఇంధన ఒప్పందం.. ప్రపంచ మార్కెట్ స్థిరత్వాన్ని అందించిందని తెలిపారు.

# నెల రోజుల పాలనపై ఫైర్..

**న్యూఢిల్లీ :** ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాన పీఠమెక్కి నేటికి సరిగ్గా నెల రోజులు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో మోదీ పాలనపై ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ నెల రోజుల్లో మోదీ పాలనలో దేశవ్యాప్తంగా చోటు చేసుకున్న 10 కీలక అంశాలు... రైలు ప్రమాదం, నీట్ పేపర్ లీక్, జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద దాడులు.. ఇలా పలు అంశాలను కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రస్తావించింది.

1) పశ్చిమ బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం
2) జమ్మూ కశ్మీర్‌లో వరుసగా ఉగ్రవాద దాడులు.. 8 మంది సైనికులు మృతి, 10 మంది ప్రజలు దుర్మరణం
3) నీట్ పేపర్ లీక్
4) నీట్ పీజీ రద్దు
5) యూసీజీ, నెట్ పేపర్ లీక్
6) జాయింట్ సీఎస్ఐఆర్ - నెట్ రద్దు
7) పాలు, కూరగాయాలు, పప్పులు, ఉప్పులు, గ్యాస్ ధరలు ఆకాశానంటాయి.



8) రికార్డు స్థాయిలో రూపాయి పతనమైంది.
9) నిరుద్యోగం ఈ ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయిని తాకింది.
10) 'ద్రవ్యోల్బణం' గత 15 నెలల రికార్డును బద్దలు కొట్టింది.

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటరు ఎన్డీయేకు పట్టం కట్టారు. దీంతో వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో జూన్ 9వ తేదీన ప్రధానిగా నరేంద్రమోదీతోపాటు 72 మంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే లోక్‌సభలో మొత్తం 543 స్థానాలున్నాయి. ఆ క్రమంలో ఈ ఎన్నికల్లో తమ పార్టీ 400కి పైగా స్థానాలను గెలుచుకుంటుందని బీజేపీ ఎన్నికల్లో ప్రధానంగా ప్రచారం చేసుకుంది. కానీ ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి జస్ట్ 240 స్థానాలను గెలుచుకుంది. ఇక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే.. 293 స్థానాలు గెలవాల్సి ఉంది. దీంతో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు తెలుగుదేశం, జేడీ(ఎస్), జేడీ(యూ) ఎల్‌జేపీ (పాశ్వాన్) పార్టీల మద్దతుతో మోదీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు ఇదే ఎన్నికల్లో ఇండియా కూటమి 233 స్థానాల్లో విజయం సాధించింది. ఇక కాంగ్రెస్ పార్టీ సొంతంగా 99 స్థానాలను గెలుచుకొని.. దశాబ్దం అనంతరం ప్రతిపక్ష హోదాను దక్కించుకుంది. మరోవైపు.. దేశంలో వరుసగా మూడు సార్లు ప్రధాని పీఠం ఎక్కిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ తర్వాత.. ప్రధాని నరేంద్ర మోదీ కావడం గమనార్హం.

## మనీలాండరింగ్ కేసులో సత్యేంద్ర జైన్‌కు బెయిల్ నిరాకరణ



**న్యూఢిల్లీ:** ఆప్ నేత, మాజీ మంత్రి సత్యేంద్ర జైన్ కు మనీలాండరింగ్ కేసులో ఉపశమనం దక్కలేదు. ఆయనపై ఈడీ దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు ఢిల్లీ రౌస్ ఎవెన్యూ కోర్టు మంగళవారంనాడు నిరాకరించింది. వైద్య కారణాల రీత్యా తనకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయాలని సత్యేంద్ర జైన్ కోరినప్పటికీ కోర్టు తోసిపుచ్చింది.

**కేసు పూర్వాపరాలు..**

అవినీతి నిరోధక చట్టం కింద 2017లో సత్యేంద్ర జైన్‌పై సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగా 2022 మే 30న ఆయనను ఈడీ అరెస్టు చేసింది. సీబీఐ దాఖలు చేసిన కేసులో 2019 సెప్టెంబర్ 6న ట్రయిల్ కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అయినప్పటికీ మనీలాండరిగింగ్ విచారణలో లీగల్ సవాళ్లను జైన్ ఎదుర్కొంటూనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఈడీ దాఖలు చేసిన మనీలాండరింగ్ కేసులో బెయిలు కోరుతూ జైన్ హైకోర్టుకు వెళ్లారు. తన బెయిలు పిటిషన్‌ను హైకోర్టు ఆరు వారాలు వాయిదా వేయడాన్ని సైతం ఆయన సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో జస్టిస్ మనోజ్ మిశ్రా సారథ్యంలోని ధర్మాసనం బెయిల్ వ్యవహారాలను అనవసరంగా వాయిదా వేయొద్దని హైకోర్టుకు సూచిస్తూ, తదుపరి విచారణ తేదీ నాటికి జైన్ బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. దీంతో జైన్ బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు జూన్ 28న ఈడీ స్పందన కోరింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని సూచించిది. తదుపరి విచారణను జూలై 9వ తేదీకి వాయిదా వేసింది.

# హత్రాస్ తొక్కిసలాట కేసు విచారణపై 'సుప్రీం' కీలక నిర్ణయం..!

హత్రాస్ తొక్కిసలాట ఘటనలో సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కీలక నిర్ణయం తీసుకున్నది. పిటిషన్‌ను విచారణ కోసం సోమవారం లిస్ట్ చేయాలని సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఈ నెల 2న హత్రాస్‌లో భోలే బాబా నిర్వహించిన సత్సంగంలో తొక్కిసలాట జరిగి 121 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల కమిటీని నియమించాలని పిటిషనర్ డిమాండ్ చేశారు. ఘటనపై నివేదిక తయారు చేసి బాధ్యులపై చర్యలు తీసుకునేలా యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్లో కోరారు. న్యాయవాది విశాల్ తివారీ మట్లాడుతూ.. హత్రాస్ తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామన్నారు. జాబితా చేసేందుకు కోర్టు సిద్ధంగా ఉందని.. త్వరలోనే విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. తాము ఓ కమిటీ ఏర్పాటుకు డిమాండ్ చేశామని.. రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వాల్సి ఉందన్నారు. ఇదిలా ఉండగా.. తొక్కిసలాట ఘటనలో ఇప్పటి వరకు 121 మంది మృతి చెందారు. ఇందులో మృతుల్లో మహిళలు, పిల్లలే



ఎక్కువ ఉన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యానా సహా పలు రాష్ట్రాల నుంచి ప్రజలు ఈ సత్సంగానికి జనం తరలివచ్చారు. వాహనాల సంఖ్య మూడు కిలోమీటర్ల మేర విస్తరించి ఉండడంతో రద్దీని అర్థం చేసుకోవచ్చు. సత్సంగం ముగిసిన తర్వాత భోలే బాబా పాదధూళిని తీసుకునేందుకు జనం ఎగబడిన సమయంలో తొక్కిసలాట చోటు చేసుకున్నది. భద్రత కల్పించడంలో నిర్వాహకులు, పోలీసుల వైఫల్యం చెందారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరో వైపు ఘటనపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతీకారం తీర్చుకుంటాం..

కథువా ఉగ్రదాడి ఘటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ దాడికి ప్రతీకారం తప్పక తీర్చుకుంటామని రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరామనె స్పష్టం చేశారు. దాడి వెనుక ఉన్న దుష్ట శక్తులను విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. ఉగ్రదాడిలో అమరులైన సైనిక కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'కథువాలోని బద్నోటాలో ఆర్మీ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలో ఐదుగురు జవాన్లను కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. సైనికుల నిస్వార్థ సేవలను దేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుంది. వారి త్యాగానికి ప్రతీకారం తీర్చుకుంటాం. దాడి వెనుక ఉన్న దుష్ట శక్తులను భారత్ మట్టుబెడుతుంది' అని పేర్కొన్నారు. జమ్ముకశ్మీర్‌లోని కుల్గామ్ జిల్లాలో భారత సైనికులు జరిపిన ఎన్‌కౌంటర్లపై ఉగ్రవాదులు ప్రతీకార దాడికి పూనుకున్నారు. సోమవారం భారత ఆర్మీ కాన్వాయ్‌పై ఉగ్రవాదులు దాడి చేయడంతో ఐదుగురు జవాన్లు మృతి చెందగా, ఆరుగురు గాయపడ్డారు. కథువా జిల్లాలోని మాచేడి ప్రాంతంలో ఉగ్రవాదులు కొండపై నుంచి గ్రనేడ్లు, ఇతర మారణాయుధాలతో ఈ దాడి చేశారు. వెంటనే తేరుకున్న సైనికులు ఎదురుకాల్పులు జరుపగా, ఉగ్రవాదులు పారిపోయారు. వారి కోసం గాలింపు జరుగుతున్నది. మరోవైపు రాజౌరీ వద్ద మార్ఝుకోట్ సైనిక శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక జవాన్‌కు గాయాలయ్యాయి. దీంతో అప్రమత్తమైన ఆర్మీ ఎదురుకాల్పులకు దిగడంతో ఉగ్రవాదులు పరారయ్యారు.

కప్ బోర్డులో బంకర్లు

కుల్గాం జిల్లాలో శనివారం ఎన్‌కౌంటర్ సందర్భంగా ఉగ్రవాదులకు సంబంధించిన కొత్త విషయం బయటపడింది. చిన్నిగామ్ ఫీసల్ అనే గ్రామంలో జనావాసాల మధ్య ఇంటి కప్‌బోర్డులో ఉగ్రవాదులు నిర్మించుకున్న బంకర్ చూసి ఆర్మీ ఆశ్చర్యపోయింది. కప్‌బోర్డు ద్వారా లోపలికి దూరి వెళ్లే విధంగా నిర్మించిన ఈ బంకర్ పూర్తి కాంక్రీట్‌తో నిర్మించి ఉంది. కొన్నేండ్ల క్రితం ఉగ్రవాదులు సెప్టిక్ ట్యాంక్ కింద ఇలాగే బంకర్ ఏర్పాటు చేసుకోగా, దానిని సైనికులు కనిపెట్టి ధ్వంసం చేశారు. ఇప్పుడు ఉగ్రవాదులు కిచెన్లు, అల్మారాలు, డ్రాయింగ్ రూమ్‌ల వెనుక బంకర్లు ఏర్పాటు చేసుకుంటున్నట్టు ఆర్మీ గుర్తించింది

## నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో మరో ఇద్దరి అరెస్ట్




నీట్ యూజీ పేపర్ లీక్ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ మరో ఇద్దరిని అదుపులో తీసుకుంది. అరెస్టయిన ఇద్దరు నిందితుల్లో ఒకరు నీట్ అభ్యర్థి కాగా, మరొకరు మరో నీట్ అభ్యర్థి తండ్రి అని సీబీఐ వర్గాలు వెల్లడించాయి. వారిద్దరూ బీహార్‌కు చెందినవారేనని తెలిపాయి. ఒకరిని నలంద జిల్లాలో, మరొకరిని గయా జిల్లాలో అదుపులోకి తీసుకున్నట్లు సీబీఐ అధికారులు చెప్పారు. నీట్ పేపర్ లీకేజీ అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. అభ్యర్థులతో ఒత్తిడితో ఈ అశంపై కేంద్రం సీబీఐ ఎంక్వయిరీ వేసింది. ప్రస్తుతం కేసు విచారణ జరుపుతోన్న సీబీఐ కేసుతో సంబంధం పలువురిని అరెస్ట్ చేసి విచారిస్తోంది. అదేవిధంగా పరీక్ష నిర్వహణలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నందున రద్దు చేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని 38 మంది అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. నీట్ యూజీ పరీక్షలను మళ్లీ నిర్వహించే అంశంపై అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. దాంతో నీట్ యూజీ పరీక్షలను మళ్లీ నిర్వహించాల్సిన అవసరం లేదని, కేవలం పేపర్ లీక్ అయిన సెంటర్లలో మాత్రమే తిరిగి పరీక్షలు నిర్వహిస్తామని అఫిడవిట్‌లో పేర్కొంది. ఈ క్రమంలో నీట్ పేపర్ లీకైనట్లు స్పష్టమవుతోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పేపర్ ముందుగా ఏ పరీక్షా కేంద్రంలో లీకైంది..? ఎవరు లీక్ చేశారు..? అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ప్రశ్నించింది. ఈ కేసు దర్యాప్తు ఎంత వరకు వచ్చిందో తెలియజేయాలని సీబీఐని ఆదేశించింది. కేసుకు సంబంధించి సమగ్ర నివేదికను సమర్పించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆర్డర్ వేసింది. ఈ మేరకు జూలై 10వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా అఫిడవిట్‌లు దాఖలు చేయాలని ఎన్టీఏ, సీబీఐ, కేంద్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జూలై 11న జరగనుంది.

## బేషరతుగా క్షమాపణలు చెబుతున్నా..!



తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేదానికి వ్యతిరేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఐఎంఏ అధ్యక్షుడు ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వివాదాస్పద వ్యాఖలపై బేషరతుగా క్షమాపణలు చెబుతున్నట్లు అశోకన్ సుప్రీంకోర్టుకు తెలిపారు. ఈ అంశం ప్రస్తుతంపై విచారణ పెండింగ్‌లో ఉన్నది. అసోసియేషన్ నెలవారీ ప్రచురణ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వెబ్‌సైట్‌తో పాటు జాతీయ మీడియా సంస్థలోనూ బేషరతుగా క్షమాపణలు చెప్పినట్లు ఐఎంఏ అసోసియేషన్ తరఫు న్యాయవాదులు జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనానికి తెలిపారు.

తాను క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేశానన్న ఆయన.. మరోసారి వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రచురణ మొదటి పేజీతో పాటు వెబ్‌సైట్‌లోనూ పాప్ అప్‌గా కనిపిస్తుందని న్యాయవాది పట్వాలియా తెలిపారు. కమాపణలు చెబుతూ వార్తా సంస్థకు పంపగా పబ్లిష్ చేసిందని.. ఇతర మీడియా సంస్థలతోనూ షేర్ చేసినట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ తరపున హాజరవుతున్న సీనియర్ న్యాయవాది బల్బీర్ సింగ్‌ను జస్టిస్ హిమా కోహ్లీ, సందీప్ మెహతాతో కూడిన ధర్మాసనం అశోకన్ దాఖలు చేసిన అదనపు అఫిడవిట్‌ను చూశారా? అంటూ ధర్మాసనం ప్రశ్నించింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగ్ మాట్లాడుతూ ప్రతివాదులు అఫిడవిట్‌ను చూసేందుకు, తదుపరి విచారణ సమయంలో కోర్టుకు సహాయం చేసేందుకు అనుమతించవచ్చని తెలిపారు. ఈ మేరకు కోర్టు ఆగస్టు 6వ తేదీకి విచారణ వాయిదా వేసింది. పతంజలి ప్రకటనలపై ఐఎంఏ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ సమయంలో వైద్యుల అనైతిక చర్యలను ప్రస్తావించింది. అయితే, ఓ ఇంటర్వ్యూలో ఐఎంఏ ప్రెసిడెంట్ సుప్రీంకోర్టు వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో బహిరంగ క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

## ఆ ఉత్పత్తుల విక్రయాలను నిలిపేశాం



మాన్యుఫాక్చరింగ్ లైసెన్స్ రద్దయిన 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశామని పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఆయా ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంచైజీ స్టోర్లకు సూచించినట్లు తెలిపింది. అదేవిధంగా వాటికి సంబంధించిన ప్రకటనలను ఉపసంహరించుకోవాలని మీడియా సంస్థలకు సమాచారం ఇచ్చినట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. వినియోగదారులను తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చిన కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటోంది. పతంజలి సంస్థ తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చినట్లు నిర్ధరణ కావడంతో ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆ సంస్థపై చర్యలు తీసుకుంది. ఆ సంస్థకు చెందిన 14 రకాల ఉత్పత్తులు, అనుబంధ విభాగం దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్సును రద్దు చేసింది. ఈ క్రమంలోనే కేసు సుప్రీంకోర్టుకు వెళ్లింది. ఉత్తరాఖండ్ సర్కారు వేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. అఫిడవిట్ దాఖలు చేయాలని పతంజలి ఆయుర్వేద సంస్థను ఆదేశించింది. దాంతో ఉత్తరాఖండ్ సర్కారు తయారీ లైసెన్స్‌లు రద్దు చేసిన ఆ 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపేశామని తెలుపుతూ పతంజలి ఆయుర్వేదిక్ సంస్థ అఫిడవిట్ దాఖలు చేసింది.

# ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఇంకా కుట్రలు

-మొదటిపేజీ తరువాయి

ఇస్తున్నట్లు చెప్పారు. సంవత్సరం లోపే మన ప్రభుత్వం ఎన్నో పనులు చేస్తుంటే... బీఆర్ఎస్ మాత్రం కుట్రలు చేస్తోందన్నారు. కేసీఆర్‌కు కాంగ్రెస్ పార్టీ ఉసురు తగిలిందన్నారు. ఎమ్మెల్యే లను, ఎమ్మెల్సీలను కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నేతలు సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను చేర్చుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో కాంగ్రెస్ కార్యకర్తలను హింసించారని... దాడులు జరిగిన సమయంలో కేసీఆర్ చెబుతున్న రాజనీతి ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు. తన వరకు వస్తే గానీ కేసీఆర్‌కు బాధ తెలియడం లేదన్నారు. కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ చుట్టూ తిరుగుతున్నారని ఆరోపించారు.



### సవాల్ చేస్తున్నా... కేటీఆర్, హరీశ్‌లకు దమ్ముంటే ఆర్ట్స్ కాలేజీ ముందు ఆమరణ నిరాహార దీక్ష చేయాలి

డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలనే డిమాండ్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు వాయిదా వేయాలని దీక్ష చేయాల్సింది పేద విద్యార్థులు కాదని... దమ్ముంటే కేటీఆర్, హరీశ్ రావులు ఆర్ట్స్ కాలేజీ ఎదుట చేయాలని సవాల్ చేశారు. మహబూబ్ నగర్‌లోని ఏఎస్ఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధుల సభలో సీఎం మాట్లాడుతూ... బీఆర్ఎస్ బలహీనపడినప్పుడల్లా విద్యార్థులను రెచ్చగొట్టి లబ్ధి పొందాలని చూస్తారని ఆరోపించారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను సన్నాసి అంటూ విరుచుకుపడ్డారు. ఉద్యమం సమయంలో హరీశ్ రావు పెట్రోల్ డ్రామా ఆడితే శ్రీకాంతచారి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఇప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టి డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయించాలని చూస్తున్నారని విమర్శించారు. 11 వేలకు పైగా పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే పరీక్షలు వాయిదా వేయాలంటూ బీఆర్ఎస్ రాజకీయం చేస్తోందన్నారు. కోచింగ్ సెంటర్ల మాఫియా కోసం విపక్షాలు పరీక్షల వాయిదా అంటూ ఆందోళనలు చేస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి పరీక్షలు ఒక్క నెల రోజులు వాయిదా వేస్తే కోచింగ్ సెంటర్‌లకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తుందన్నారు. అందుకే, పరీక్షలు వాయిదా అంటున్నారని ధ్వజమెత్తారు. 'బావ, బావమరుదులు హరీశ్ రావు, కేటీఆర్‌లకు సవాల్ చేస్తున్నాను. సన్నాసుల్లారా.. అమాయక విద్యార్థులను దీక్షకు ఎందుకు కూర్చోబెడుతున్నారు. మీరు కూర్చోండి. మా ప్రాణాలైనా పోవాలి... పరీక్షలైనా వాయిదా పడాలనే నినాదంతో పదిహేను రోజులు దీక్ష చేయండి. ఎవరు ఆపుతారో చూద్దాం. వారు దీక్ష చేయాలని సవాల్ చేస్తున్నాను. పేద పిల్లలు దీక్షలు చేస్తుంటే మీరు తింటూ ఉంటారా? విద్యార్థుల బాధలు తీరాలంటే హరీశ్ రావు, కేటీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేయాలి. పేద పిల్లలు దీక్షకు కూర్చోవద్దు. మీరు కూర్చోండి. మీ వాదనలో నిజం ఉంటే మీరే దీక్ష చేయండి. ఇద్దరు ఎమ్మెల్యేలను తెలంగాణ వదులుకోదు కదా.. మీకు దమ్ముంటే కూర్చోవాలని సవాల్ విసురుతున్నాను' అన్నారు. విద్యార్థులకు నిజంగానే అన్యాయం జరుగుతుందని భావిస్తే బిల్లా రంగాలు దీక్షకు ఎందుకు ముందుకు రావడం లేదన్నారు. రాజకీయంగా పార్టీ చచ్చిపోయినప్పుడల్లా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతారా? అని ప్రశ్నించారు. పరీక్షలు వాయిదా వేస్తే పిల్లల జీవితాలు ఆగమవుతాయన్నారు. పిల్లలకు పరీక్షలు వాయిదా వేస్తే తనకు, కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టమేమీ లేదన్నారు. కానీ బీఆర్ఎస్ మాత్రం రాజకీయ కోణంలో వాయిదా డిమాండ్ చేస్తోందన్నారు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు ఆగమవుతాయన్నారు.

# సోకాల్డ్ మేధావులెక్కడ?

-మొదటిపేజీ తరువాయి

ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలి కేబినెట్‌లోనే 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ అని ఇచ్చిన మాట తొమ్మిది నెలలు కావస్తోన్న ఏమైందంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. లక్షలాది మంది డీఎస్సీ అభ్యర్థుల ఆక్రందన కాంగ్రెస్ సర్కారుకు వినపడటం లేదా అని నిలదీశారు.

నిరుద్యోగులను రెచ్చగొట్టి మీరు కొలువుదీరితే సరిపోతుందా? యువతకు కొలువులు అక్కర్లేదా ? అని కాంగ్రెస్ సర్కార్‌ను కడిగి పారేశారు. ఉస్మానియా విద్యార్థులన్నా.. అక్కడ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులన్నా సీఎంకు ఎందుకంతా కోపమో చెప్పాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విద్యార్థులు అడ్డమీద కూలీల్లాంటి వారని%ొ% తిన్నది అరిగేదాకా అరిచే బీరు బిర్యానీ బ్యాచ్ అని బద్నాం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. సిద్ధాంతం, ఆలోచన లేని ఆవారా టీమ్ అని వారి అవహేళన చేసిన మీరే%ొ%అదే విద్యార్థులను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారన్న సంగతి మర్చిపోవద్దన్నారు.

అధికారంలోకి రాగానే నేడు అదే ఉస్మానియా యూనివర్సిటీని రణరంగంగా మార్చి%ొ% డీఎస్సీ అభ్యర్థులపై పోలీసులను ప్రయోగించి అణచివేస్తున్నారని మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కూడా కాలరాస్తున్నారని%ొ% వందల మందిని అన్యాయంగా అరెస్టు చేసి అక్రమ కేసులు పెడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం



చేశారు. ఇదేనా ప్రజా పాలన అంటే అని ప్రశ్నించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశ సరిహద్దుల్లో ఉందా? అక్కడికి అన్ని బలగాలను తెచ్చి ఎందుకంతా నిర్బంధాన్ని విధిస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. మళ్లీ ఉస్మానియాలో ఉద్యమం నాటి పరిస్థితులను రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకొస్తుందంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ చేతకానితనాన్ని ప్రశ్నించడమే వాళ్లు చేసిన నేరమా? ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చమని అడగడమే పాపమా? అని రేవంత్ సర్కార్ ను కేటీఆర్ నిలదీశారు.

ముఖ్యమంత్రిగా మీకు మోకా వస్తే.. డీఎస్సీ అభ్యర్థులకు ఇంత ధోకా చేస్తారని ఊహించలేదన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ అని.. నిరుద్యోగ యువతను నిలువునా మోసం చేశారు. ఇప్పుడు ప్రిపరేషన్‌కు కూడా టైమ్ ఇవ్వకుండా.. వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడటం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలంటూ డీఎస్సీ అభ్యర్థులు కోరుతుంటే వారి డిమాండ్‌ను పరిశీలించటంలో ఎందుకింత మొండి వైఖరో చెప్పాలన్నారు. న్యాయమైన డిమాండ్లను ఆడబిడ్డలు అడిగినంత మాత్రాన అర్ధరాత్రి వరకు అక్రమంగా నిర్బంధిస్తారా? ఇదేనా మహిళలంటే.. ముఖ్యమంత్రికి ఉన్న గౌరవం అని కేటీఆర్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే నోటిఫికేషన్లు.. అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇస్తామన్నారు. ఇప్పుడు కనీసం సీఎం అపాయింట్మెంట్ కూడా నిరుద్యోగులకు ఎందుకు ఇవ్వడం లేదు. నిరుద్యోగులంతా ఈ ప్రభుత్వం వైఖరిని గమనించాలని కోరారు. పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న దృష్టి.. పోరుబాట పట్టిన నిరుద్యోగులపై లేకపోవడంపై కాంగ్రెస్ సిగ్గుపడాలన్నారు కేటీఆర్.

### సోకాల్డ్ మేధావులెక్కడ?

ఇన్నాళ్లు కాంగ్రెస్ సర్కార్‌ను భుజాన మోసిన సోకాల్డ్ మేధావులు ఇప్పుడు ఎక్కడున్నారని%ొ% ప్రశ్నించే గొంతులు ఎందుకు మూగబోయాయో చెప్పాలని కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటికైనా డీఎస్సీ పరీక్షల వాయిదా, పోస్టుల పెంపు డిమాండ్లు నెరవేర్చాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ జెండా వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఇలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే నిరుద్యోగులతో కలిసి మరో ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు.

# గులాబీ కలిసొస్తున్న కాలం

-మొదటిపేజీ తరువాయి

వాళ్లు ఇక్కడ మళ్లీ పెత్తనం చేయడానికి వస్తున్నారనే అభిప్రాయమే కలుగుతుంది. ఆంధ్రావాళ్ల ఆధిపత్యాన్ని వదిలించుకున్నా ఇంకా వెంట పడుతుండటమేంటని ఇప్పటికే సోషల్ మీడియాలో పెద్దయెత్తున తెలంగాణ యువకులు కామెంట్స్ పెడుతున్నారు. మొన్న చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో హైదరాబాద్ వచ్చిన సందర్భంగా పెద్ద పెద్ద హోర్డింగ్ లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంపై అనేక మంది నేరుగానే అభ్యంతరం తెలిపారు. తెలంగాణ గడ్డ మీద మళ్లీ ఇదేందంటూ సోషల్ మీడియాలో పెద్దయెత్తున కామెంట్స్ వచ్చి పడ్డాయి. దీంతో ఆ ఫ్లెక్సీలను, హోర్డింగ్ లను వెంటనే కొందరు తొలగించడం కూడా అంతే స్పీడ్ గా జరిగింది. బండి సంజయ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు... అదేవిధంగా బీఆర్ఎస్ నేతలు వెళ్లి టీడీపీ అధినేత చంద్రబాబును హైదరాబాద్ లో కలవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరితే ఇప్పటి వరకూ పెద్దగా పట్టించుకోని వారు మాత్రం చంద్రబాబును కలసిన తర్వాత మాత్రం కొంత వ్యతిరేకంగా కామెంట్స్ పెడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, అరెకపూడి గాంధీతో పాటు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు కూడా చంద్రబాబును కలసిన వారిలో ఉన్నారు. మొన్నటి వరకూ దూరంగా ఉన్న ఎమ్మెల్యేలు ఇప్పుడు చంద్రబాబుకు దగ్గర కావడంతో ఒకింత బీఆర్ఎస్ కు ప్లస్ పాయింట్ అవుతుందన్న విశ్లేషణలు అయితే జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ తో కలసి బీఆర్ఎస్ ను తెలంగాణలో ఇబ్బంది పెట్టడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్న విమర్శల నేపథ్యంలో గులాబీ బాస్ కేసీఆర్ పై సానుభూతి




పెరిగే అవకాశాన్ని ఎంత మాత్రం కొట్టిపారేయలేం. 2018 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ తో కలసి టీడీపీ పోటీ చేసినందునే అప్పట్లో కూటమి అధికారంలోకి రాలేకపోయిందని ఇప్పటికీ గాంధీ భవన్ లో నేతలు చెబుతుంటారు. మరోసారి తెలంగాణ రాజకీయాల్లో కాలు.. వేలు చంద్రబాబు పెడితే అది కేసీఆర్ కు సానుకూలంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కంటే.. రాష్ట్ర సెంటిమెంట్ నే ఎక్కువ మంది తీసుకుంటారు. అది జగన్ అయినా.. వైఎస్ షర్మిల అయినా.. చంద్రబాబు అయినా సరే... తెలంగాణలో వచ్చి ఇక్కడ రాజకీయాలు చేద్దామంటే కుదరదని నేరుగానే చెబుతున్నారు. చంద్రబాబు ఎఫెక్ట్ బీజేపీ పైనకూడా పడే అవకాశముందని అంటున్నారు. అంతే కాదు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు కూడా నష్టం జరగుతుందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మొత్తం మీద చంద్రబాబు అలా వచ్చి ఇలా కేసీఆర్ నెత్తిన పాలు పోసి వెళ్లారన్నది మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు కొందరు సీనియర్ నేతలు. మరి ఏం జరుగుతుందన్నది చూడా

## నేనొక్కడినే చేస్తానని చెప్పడం లేదు... కాంగ్రెస్ నేతల సహకారం తీసుకుంటాను!



కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి తానొక్కడినే చేస్తానని చెప్పడం లేదని... కాంగ్రెస్ నేతలు, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్, తన లోక్ సభ నియోజకవర్గంలోని అందరు ఎమ్మెల్యేల సహకారంతో ముందుకు సాగుతానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్నికలు పూర్తయ్యాయని... రాజకీయ విమర్శలు చేసుకునే సమయం అయిపోయిందన్నారు. వేములవాడ నియోజకవర్గంలో తనను గెలిపించినందుకు ఆయన కృతజ్ఞత సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అందరి సహకారంతోనే అభివృద్ధి పనులు సాధ్యమవుతాయన్నారు.

తాను కేవలం పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇప్పుడు రాజకీయాలు చేయవద్దని... రాష్ట్రమైనా, కేంద్రమైనా ఇప్పుడు అభివృద్ధి గురించి మాత్రమే ఆలోచించాలని సూచించారు. ఏ పదవి వచ్చినా తనకు గర్వం, అహంకారం ఉండవన్నారు. తనకు వచ్చిన పదవిని ఒక గొప్ప బాధ్యతగా తాను భావిస్తానన్నారు. కొండగట్టును, వేములవాడను కచ్చితంగా అభివృద్ధి చేస్తానన్నారు. కొండగట్టు అంజన్న, వేములవాడ రాజన్న... వీరు కోరిన కోర్కెలు తీర్చే దేవుళ్లని... పక్క రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడకు వస్తారని పేర్కొన్నారు. ఆలయం అభివృద్ధికి కేంద్రమంత్రి హామీ ఇచ్చారన్నారు. తాను ఎప్పుడూ పేరు కోసం పాకులాడే వ్యక్తిని కాదన్నారు. ఇతర పార్టీల సహకారం కూడా తీసుకుంటానని.. కానీ తానొక్కడినే చేస్తానని ఎప్పుడూ చెప్పడం లేదన్నారు. మనం చేసిన పనిని ప్రజలు గుర్తించాలని మంత్రి అన్నారు. తాను ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని వచ్చిన వ్యక్తినన్నారు. అన్ని పార్టీల నాయకులకు ఓ విజ్ఞప్తి చేస్తున్నానని... అందరం కలిసి ఉందామని, కలిసే ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం కోసమో... ఎన్నికల్లో గెలవడం కోసమో... అధినాయకత్వం మన్నన పొందేందుకో... మనం పని చేయకూడదన్నారు. మనల్ని గెలిపించిన ప్రజలకు మనం సేవ చేయాలన్నారు.

## హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలి

-మొదటిపేజీ తరువాయి



రూ.4 వేల పెన్షన్ ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలని నిలదీశారు. కల్యాణలక్ష్మి కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కూడా చెప్పారని... కానీ ఇంతవరకు ఇచ్చింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి... బస్సులను తగ్గించారని ఆరోపించారు. తెలంగాణలో మహిళలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని... అందుకే వారి తరఫున ప్రశ్నించే బాధ్యతను తాము తీసుకున్నామన్నారు. హామీల అమలు కోసం ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెస్తామని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను పక్కన పెట్టేసిందని విమర్శించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ విధించి... రాహుల్ గాంధీ పర్యటనల కోసం ఆ పన్నులు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలన్నారు. అసలు పథకాల పేరుతో తెస్తోన్న అప్పులను ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. మహిళలపై ముఖ్యమంత్రికి ఏమాత్రం గౌరవం ఉన్నా బెల్ట్ దుకాణాలు మూసేయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లైనా కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటని ప్రశ్నించారు. తెల్ల రేషన్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే బియ్యం ఇస్తోందన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు :** గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో కలెక్టరేట్, ఏరియా హాస్పిటల్, ఐటీడీఏ, రామప్ప దేవాలయం ఆవరణలో మొత్తం నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లాలో మొదటి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించామని పేర్కొన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తామని చెప్పారు. వివిధ రకాల ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డీఆర్డీవో శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాలువ పనులను వేగవంతం చేయాలి : మంత్రి తుమ్మల



**హైదరాబాద్ :** సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల్లో ఎక్కడా రాజీ పడవద్దని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలో మంగళవారం పర్యటించిన ఆయన.. గుంపెన గ్రామ శివారులో జాతీయ రహదారిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు కాలువ వంతెన, కాలువ నిర్మాణ పనుల ను భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకొన్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. పనులను వేగవంతంగా చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ప్రాజెక్టు సీఈ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఈ ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ అర్జున్, డీఈఈ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అధిక జనాభా దేశానికి వరమా..?

నేడు ప్రపంచ జనాభా 804 (8.04 బిలియన్లు) కోట్ల మైలురాయి దాటుతూ, భారతదేశ జనాభా 143 కోట్ల మార్కు దాటుతూ పరుగులు పెడుతోంది. భారత దేశ జనాభా 144 కోట్లతో ప్రథమ స్థానంలో ఉండగా, చైనా 143 కోట్ల జనాభాలో ద్వితీయ స్థానంలో, అమెరికా 33.7 కోట్లతో తరువాత స్థానంలో నిలుస్తున్నాయి. ప్రపంచ జనాభాలో 4.45 బిలియన్ల (అనగా 57 శాతం) వరకు 10 దేశాల్లోనే ఉందని గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రపంచ జనాభా ఒక బిలియన్ చేరడానికి 2 మిలియన్ల సంవత్సరాలు పట్టగా, 7 బిలియన్లు నమోదు కావడానికి 200 ఏండ్లు మాత్రమే తీసుకొందనే విషయం కొంత ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 1955-65 మధ్య జనాభావృద్ధి రేటు సాలీన 1.8 శాతం ఉండగా, 1965-70 మధ్య 2.1 శాతం, 2010-15 మధ్య కాలంలో 1.2 శాతానికి పడిపోయింది. నేడు జనాభావృద్ధి రేటు ఏడాదికి 1.1 శాతం ఉండవచ్చని అంచనా. భూగ్రహపు సుస్థిర ఉనికి కోసం జనాభా 8 బిలియన్లు మాత్రమే ఉండాలని, ఈ మార్కు దాటినపుడు ధరణిపై అధిక జనాభా ఉన్నట్లు, ప్రతికూల ప్రభావాలు చూపే అవకాశం ఉన్నట్లుగా భావించాలి. 2050 నాటికి ప్రపంచ జనాభా 9-10 బిలియన్లకు చేరవచ్చని ఐరాస అంచనా వేస్తూ హెచ్చరిస్తున్నది. ప్రపంచ జనాభా 8 బిలియన్లు దాటకుండా జాగ్రత్త పడాలని ప్రపంచ దేశాలను ఐరాస కోరుతున్నది. 1980ల్లో జననాల రేటు ఏడాదికి 139 మిలియన్లు, 2011లో 135 మిలియన్లు ఉండగా, మరణాల రేటు సాలీన 56 మిలియన్లుగా నమోదు అవుతున్నది. 2012 వివరాల ప్రకారం లింగ నిష్పత్తి 1000 పురుషులు : 900 మహిళలుగా ఉండడం ప్రమాదకరమని భావించాలి. భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో నిరక్షరాస్యత, ప్రజారోగ్య సమస్యలు, నిరుద్యోగం, అశాంతి, ఆర్థిక సామాజిక అసమానతలు, పేదరికం లాంటి పలు సమస్యలు ముడిపడి ఉంటాయి. 1804లో ప్రపంచ జనాభా ఒక బిలియన్ ఉండగా, 1927లో 2 బిలియన్లు, 1960లో 3 బిలియన్లు, 2000లలో 6 బిలియన్లు, నేడు 7.9 బిలియన్లుగా ఉన్నది. ప్రపంచ జనాభాలో 15 ఏండ్ల లోపు జనాభా 26.3 శాతం, 15-64 మధ్య వయస్కులు 65.9 శాతం, 65 ఏండ్లు దాటిన జనాభా 7.9 శాతం ఉన్నది. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం నేడు ప్రపంచ సగటు జీవితకాలం 72.81 ఏండ్లు (ఇండియా 69 ఏండ్లు) ఉంది. ప్రపంచ జనాభాలో 18.4 శాతం కడు పేదరికంలో, 12.3 శాతం పోషకాహార లోపంతో బతుకుతున్నారని విశ్లేషించబడింది. జనసాంద్రతలో సింగపూర్ (ఒక చదరపు కిమీకు 8,033 జనాభా) అగ్రస్థానంలో ఉండగా 10వ స్థానంలో (చదరపు కిమీ 420) ఇండియా ఉన్నది. జనాభా, జనసాంద్రత కలిపిన గణాంకాల ప్రకారం అన్ని దేశాల్లోకి భారత్ ప్రథమ స్థానంలో ఉన్నది. కరోనా మహమ్మారి ప్రళయ వేళ అలల తాకిడి తగ్గుతున్న సంతోష క్షణాల్లో 4వ అల విజృంభించవచ్చనే భయం నడుమ ప్రపంచ జనులు భయం, నిస్సహాయతలతో కాలం గడపడం జరుగుతున్నది. కరోనా లాక్‌డౌన్లు, కర్ఫ్యూలు, క్రమశిక్షణలతో 12 మిలియన్ల మహిళలు కుటుంబ నియంత్రణకు దూరం అయ్యారని తెలుస్తున్నది. 11 జూలై 1987న ప్రపంచ జనాభా 5 బిలియన్లు చేరిన వేళ ప్రపంచ బ్యాంకు అధికారి కె.సి. జచరియా సూచన మేరకు, జనాభా విస్ఫోటన ప్రతికూలతలను చర్చించడానికి ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం 11 జూలై 1989 రోజు నుంచి ప్రతి ఏట 'ప్రపంచ జనాభా దినం' పాటించుట జరుగుతున్నది. జనాభా పెరుగుదలతో సంబంధం ఉన్న సమస్యలైన పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, లింగ అసమానతలు, మాతాశిశు మరణాలు, ఆరోగ్య సమస్యలు, లైంగిక అవిద్య, బాల్య వివాహాలు, బాలికల అవిద్య, పట్టణీకరణ, యస్‌టిడి వ్యాధులు, కుటుంబ నియంత్రణలో అవగాహన లేమి, మానవ హక్కుల ఉల్లంఘనలను అవగాహన కల్పించడానికి ఈ వేదికను ఉపయోగించు కోవడం జరుగుతున్నది. ప్రపంచ జనాభా ప్రతి ఏట 83 మిలియన్లు పెరుగుతూ, 2030 నాటికి 8.6 బిలియన్లు చేరవచ్చని అంచనా. ప్రపంచ జనాభా దినం-2024 నినాదంగా 'బి ప్రౌడ్ అండ్ కంట్రోల్ ది క్లౌడ్' అనే అంశాన్ని తీసుకున్నారు. జనాభావృద్ధిని అరికట్టుటలో సంతానోత్పత్తి రేటుతో పాటు పునరుత్పత్తి ఆరోగ్యం, మాతాశిశు సంక్షేమంపై దృష్టి సారించాలి. 144 కోట్ల జనాభా దాటిన ఇండియా ఇటీవలే చైనా జనాభాను దాటుతూ 1వ స్థానంలో నిలుస్తూ ఉకరలు వేస్తున్నది. ప్రపంచ జనాభాలో 17 శాతం జనాభా భారత్‌లోనే ఉన్నది. సగటు జీవిత కాలం పెరుగుతున్న ఈ ఆధునిక తరుణంలో జనాభావృద్ధి వేగంగా జరుగుతున్నది. జపాన్ లాంటి దేశాల్లో జనాభా క్రమంగా తగ్గుతున్నప్పటికీ ఇండియా లాంటి దేశాల్లో మాత్రం పెరుగుతోంది. అమెరికాతో పోల్చితే ఇండియాలో భూభాగం సగం కన్న తక్కువగా ఉన్నదని, జనాభాలో మాత్రం నాలుగు రెట్లు అధికంగా ఉంటూ పెద్ద సమస్యగా పరిణమిస్తుతున్నది. ప్రభుత్వాలు తీసుకున్న కుటుంబ నియంత్రణ పటిష్ట చర్యలతో పాటు ప్రజల ఆలోచనల్లో వచ్చిన మార్పులతో కూడా సాలీన జనాభావృద్ధి రేటు ఒక శాతం చేరడం లేదు. భారత్‌లో వేల గిరిజన తెగలు, వేల కులాలు, వందల భాషలు, పలు మతాలు ఉన్నందున జనాభాను అరికట్టుటలో ఆశించిన ఫలితాలు సిద్ధించడం లేదు. దేశ జనాభా పెరిగిన కొద్దీ బాలిక/మహిళా సమస్యలు అనేక రెట్లు అధికం కావడం జరుగుతున్నది. జనాభా పెరుగుదల సమాజానికి ఓ బహువ్యాధి లక్షణంగా గుర్తించబడింది. జనాభావృద్ధిని అరికట్టడానికి, నియంత్రించడానికి కుటుంబ నియంత్రణ కనీస అవసరంగా ప్రతి ఒక్క పౌరుడు భావించాలి. జనాభా విస్ఫోటనంతో ప్రత్యక్షంగా జరిగే నష్టాలను సామాన్య ప్రజలకు వివరించాలి. జనాభాను దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలి. యువ ఇండియాలో 15-24 మధ్య వయస్సుగల యువత 19.1 శాతం, అనగా 23 కోట్ల ఉన్నారు. అత్యధిక యువత కలిగిన భారతం ప్రపంచానికి నైపుణ్య అండ కావాలి. యువతకు సరైన విద్య, నైపుణ్యాలను పెంపొందించడంతో దేశానికే కాకుండా ప్రపంచ దేశాలకు భారత్ నైపుణ్య వెలుగులు పరిచయం చేసే స్థితికి చేరాలి. అందరు యువతీ యువకులకు అత్యవసర శాస్త్రసాంకేతిక విద్యను కల్పిద్దాం.మన జనాభా బరువు కాదని, జాతి అభివృద్ధికి ఆదరువుతో పాటు కొండంత అండ కావాలని కోరుకుందాం.

# అభివృద్ధి కాముకులు అక్కిరాజు వాసుదేవరావు

హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న మేళ్లచెర్వు శివారు వెంకట్రాపపురం నివాసి అక్కిరాజు వాసుదేవరావు. ఆయన కుటుంబం భూస్వామ్య కుటుంబం కావడంతో విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఆయనను ఆయన తల్లిదండ్రులు కృష్ణా జిల్లాలో చదివించారు. అక్కడ ఆయన ఎస్ఎస్ఎల్‌సీ వరకు చదవి అంగ్లంలో మంచి పట్టు సాధించారు. 1962ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అక్కిరాజు వాసుదేవరావు సీపీఐ అభ్యర్థి డి.నరసయ్యపై 2,833 ఓట్లతో గెలుపొందారు. 1967 ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థిగా రెండోసారి అక్కిరాజు వాసుదేవరావు సీపీఎం అభ్యర్థిగా పోటీ చేసిన డి.నరసయ్యపై 2,888ఓట్లతో గెలుపొందారు. 1978లో ఏర్పడిన కోదాడ నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అక్కిరాజు వాసుదేవరావు కాంగ్రెస్ఐ అభ్యర్థి కె.లక్ష్మణ్‌రాజుపై గెలుపొందారు. ఎంతో చైతన్యం కల్గిన హుజూర్ నగర్, కోదాడ నియోజక వర్గాలకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన అక్కిరాజు వాసుదేవరావు నాటి రాజకీయాలకే వన్నె తెచ్చారు. ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవెర్చడంలో ఆయన సఫలీకృతులయ్యారు. 1962 నుండి 72 వరకు వరకు రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే ఎన్నికై బ్రహ్మానందరెడ్డి, పీవీ నర్సింహా రావుల కేబినెట్ లలో మంత్రిగా పనిచేశారు. అనంతరం 1977 కోదాడ నియోజకవర్గం ఏర్పడిన అనంతరం ఆయన 1978లో జరిగిన ఎన్నికల్లో జనతా పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కొంతకాలం తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు.

1983 వరకు కోదాడ ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన స్వచ్ఛందంగా రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తరవాత ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఆయనకు టికెట్ ఇచ్చినప్పటికీ స్థానిక పరిస్థితలను అవగతం చేసుకుని, తన శిష్యుడైన చింతా చంద్రారెడ్డికి కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఇప్పించిన త్యాగశీలి ఆయన. నేటి రాజకీయ నాయకులు పార్టీ టికెట్ల కోసం తన్నుకుంటున్న స్థితిలో ఆయనకు వచ్చిన టికెట్‌ను స్వచ్ఛందంగా వదులుకుని సమకాలిన రాజకీయాలకే వన్నె తెచ్చారు. ఆ నిర్ణయాన్ని కోదాడ ఎన్నికల బహిరంగ సభకు వచ్చిన మాజీ ప్రధాని, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఇందిరాగాంధీ స్వయంగా బహిరంగ వేదిక పైనుంచే అభినందించారు. హుజూర్ నగర్ ప్రజలకిచ్చిన వాగ్దానం మేరకు కోదాడలో డిగ్రీ కళాశాలను ఆర్ట్స్అండ్ సైన్స్ విభాగంతో ఏర్పాటు చేయించారు. తొలుత కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కళాశాలను ప్రారంభించారు.



అనంతరం తన బంధువులైన కొండపల్లి రాఘవమ్మరంగారావు నుంచి 60ఎకరాల భూమిని విరాళంగా సేకరించి 1970లో కళాశాలను ఏర్పాటు చేశారు. కళాశాలకు ఫౌండర్ చైర్మన్‌గా ఆయన కొనసాగారు. అదే విధంగా ఆయన కళాశాల అభివృద్ధికి అన్ని వర్గాలను భాగస్వామ్యం చేశారు. ఆ కళాశాల ద్వారా ఎందరో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, ఐఎఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ఈ కళాశాలకు, కళాశాల విద్యార్థులకు ఒక ప్రత్యేక స్థానం ఉండేది. నియోజకవర్గ పరిధిలో వంద గ్రామాలకు ఒకే సారి విద్యుత్ సౌకర్యం కల్పించిన ఘనత కూడా ఆయనకు ఉన్నదని చెపుతారు. నియోజకవర్గంలో రహదారులను ఏర్పాటు చేయడంలో ఆయన కృషిచేశారు. కనీస రహదారి లేని గ్రామాలకు మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు రహదారి సౌకర్యాలు కల్పించారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ ద్వారా హుజూర్‌నగర్, కోదాడ రెండు నియోజక వర్గాలకు సంబంధించిన అనేక గ్రామాలను కలుపుతూ రోడ్లు వేయించారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో వైద్య సదుపాయాలు కల్పించేందుకు కృషిచేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయన హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలకు సాగర్‌నీటిని తీసుకొచ్చేందుకు చేసిన కృషి ఇప్పటికీ ఆయా ప్రాంతాల ప్రజలు కొనియాడుతారు. పీవీ నర్సింహారావు మంత్రి వర్గంలో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన ఆ యన అప్పటి కాలువల ఏర్పాటులో ఎంతో కృషిచేశారు. రాజకీయంగా ఆయన రాష్ట్రంలో మంచి గుర్తింపు తెచ్చుకుని జాతీయ నాయకులతో మంచి సత్సంబంధాలను కొనసాగించారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ కోదాడకు వచ్చిన సందర్భముగా ఆయనను అభినందించి కేంద్రంలో ఆయన సేవలు వినియోగించు కుంటామని చెప్పారు. అనంతరం ఆమె హత్యకు గురికావడంతో రాజకీయ జీవితానికి అవరోధం ఏర్పడింది. పీవి నర్సింహారావుకు బంధువు, అత్యంత ఆత్మీయుడు అయన వాసుదేవరావుకు మారుతున్న రాజకీయ పరిణామాలతో రాజకీయ జీవితానికి విఘాతం కల్గింది. ఆప్కాబ్ చైర్మన్, ఖాధీ భాగ్యనగర సమితి చైర్మన్ ఆయన కొనసాగారు. జాతీయ స్థాయిలో ఆయనకు మణిశంకర్ అయ్యర్ తదితర ఆనాటి నాయకులతో సత్సంబంధాలు ఉండేవి. రాష్ట్రంలో నాటి నాయకులు, సినిమా పరంగా ఎన్టీరామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సి నారాయణరెడ్డి, దాశరథిలతో సంబంధాలను కొనసాగించారు. రాష్ట్రానికి జాతీయ నాయకులు ఎవరు వచ్చినా వారి ప్రసంగాలను ఆయనే అనువదించే వారు. ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన కాలంలో అసెంబ్లీలో పలు సమస్యలపై ఆంగ్లలో మాట్లాడుతుంటే సభ ఆసాంతం ఆలకించేదని నాటి తరం నాయకులు అనుకుంటూ ఉండేవారు.

# ఆరె కులస్తులను ఆదుకోరా?

ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, సామాజికపరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కులాలలో మరింత వెనుకబడిన కులం ఆరె కులం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు పది లక్షలకు పైచిలుకుగా వున్న ఆరె కులస్తులను గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు కావస్తున్నా ఆరె కులస్తులకు శాసనసభ, శాసనమండలి, పార్లమెంట్‌లలో ఇప్పటివరకు అవకాశం రాలేదు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 లక్షల వరకు ఓటర్లు ఉన్నటువంటి తమను గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం ఆరె కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరె కులస్తులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరె కులస్తులు ఉన్నప్పటికీ ఎక్కువగా 23 జిల్లాల్లో ఉన్నారు. ఆయా నియోజకవర్గాలలో పోటీ చేసేటువంటి శాసనసభ్యుల గెలుపు, ఓటములను శాసించే దిశగా కూడా ఆరె కులస్తులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఆరె అంటే ఉర్దూ భాషలో వచ్చినవారు అని అర్థం. అవిభాజ్య హైదరాబాద్ రాజ్యంలో ప్రస్తుతం మహారాష్ట్రలోని మరాట్వాడ ప్రాంతంతో పాటు, కర్ణాటక రాష్ట్రంలోని ఈశాన్య జిల్లాలైన బీదర్, రాయచూర్, బీజాపూర్, యాద్గిర్ వంటి ప్రాంతాలు అంతర్భాగంగా ఉండేవి. అప్పట్లో నిజాం తన పాలనపరమైన అవసరాలకు మరాఠీ సామాజిక వర్గానికి చెందిన వారిని పాటిల్స్‌గా, పట్వారీలుగా, పోలీస్ పటేల్స్‌గా నియమించుకునేవారు. చాలామంది ఆరె కులస్తులను ఆరె పటేల్ అని సంబోధించేవారు. ఆరె కులస్తులు వారి కుటుంబాలను పోషించుకోవడానికి ప్రధానంగా వ్యవసాయం చేసుకున జీవనం సాగిస్తారు. వీరు మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో నివసిస్తున్నారు. ఆరె కులస్తులను రాజకీయ పార్టీలు తమ కార్యకర్తలు గానే చూస్తున్నాయి తప్ప, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం లేదు. ఆరె కులస్తులు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీల వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ఆ పై స్థాయిలలో పదవులు పొందలేదు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 లక్షల వరకు ఓటర్లు ఉన్నటువంటి ఆరె కులస్తులను గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం ఆరె కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరె కులస్తులు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణలో ఆరె కులస్తులు ఎక్కువగా 23 జిల్లాల్లో ఉన్నారు. ఆయా నియోజకవర్గాలలో పోటీ చేసేటువంటి శాసనసభ్యుల గెలుపు, ఓటములను శాసించే దిశగా కూడా ఆరె కులస్తులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నది. చాకలి,మంగలి వారికి ఉచిత విద్యుత్తు,గౌడ కులస్తులకు పింఛన్లు,చెట్టుపై నుండి పడిపోతే పరిహారం, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నటువంటి రైతులకు రైతు భరోసా, రైతు బీమా మొదలైన అనేక పథకాలను అమలు చేస్తుంది. ఇలా తరతరాలుగా వ్యవసాయం పైనే ఆధార పడుతూ, వ్యవసాయం చేస్తూ, ఇంట్లో పిల్లలను చదివించి ప్రయోజకుల్ని చేస్తున్నారు. ఆరె కులంలోని విద్యార్థులంతా ఇప్పుడిప్పుడే ఉన్నత చదువులు చదువుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరె కులస్తులకు బి సి-డి సర్టిఫికెట్ ఇస్తున్నారు కానీ, కేంద్రంలో ఇంకా ఓబీసీ జాబితాలో చేర్చనందున ఇప్పుడిప్పుడే చదువుతున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తమను ఓబీసీ జాబితాలో త్వరగా చేర్చేందుకు కృషి చేయాలని వీరు కోరుతున్నారు. ఓబీసీ సర్టిఫికెట్ కోసం ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు గత పదేళ్ల నుండి తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇలా వ్యవసాయంతో గిట్టుబాటు ధర లేకున్నా, వ్యవసాయాన్నే నమ్ముకున్న ఆరె కులస్తులను, చదువుతున్నటువంటి యువతను ప్రభుత్వం ఆదుకునే దిశగా ప్రయత్నం చేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెండుగా కల్పించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఆరె కులస్తుల అభివృద్ధి కోసం రూ.500 కోట్లతో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలి.

# ఇంకెంత మందిని బలి తీసుకుంటరు?

శరణుజొచ్చి వచ్చిన శత్రువునైనా కాపాడాలనేది ఒక నీతి ఉంది. మరి నమ్ముకొని వచ్చిన భక్తులను ఆ దేవుడు ఎందుకు కాపాడడం లేదు. ఈ మాట అంటే మూఢత్వానికి ఎక్కడ దెబ్బ వస్తుందోనని భయపడే మూఢులు ఈ సంఘటనలను తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. దేవుడికి కోపం వచ్చిందని ఒకరు అంటుంటే, ఏదో అపచారం జరిగితేనే ఇలా అయ్యిందని ఇంకొకరు సమర్థించుకుంటున్నారు. పాపాలు పెరుగుతున్నాయి కాబట్టే అలా చనిపోతున్నారని మరికొందరు నమ్మిస్తున్నారు. కానీ ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణలో లోపాలు ఉండడంతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని వీళ్లు ఎందుకు ఒప్పుకోవడం లేదు? ఉత్తరప్రదేశ్ లోని హాథ్‌రస్ జిల్లా సికంద్రారావు సమీపంలోని ముఘల్‌గఢీ గ్రామంలో భోలే బాబాకు చెందిన ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటలో వంద మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల సందర్భంగా తొక్కిసలాటలు జరగడం, ప్రజలు ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి కాదు. 2003లో ఇండోర్ లో రామనవమి సందర్భంగా వచ్చిన భక్తులపై అక్కడి పురాతన మెట్లబావిపై అమర్చిన స్లాబ్ కూలడంతో తొక్కిసలాట జరిగింది. దీంతో 36 మంది మృతి చెందారు. వారు ఆరాధించే రాముడు వారి ప్రాణాలను కాపాడలేదు.

2005లో మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఉన్న మాంధర్ దేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 340 మంది చనిపోయారు. 2008లో రాజస్థాన్‌లోని చాముండాదేవి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. అదే ఏడాది, హిమాచల్‌ప్రదేశ్‌లోని నైనా దేవి గుడిలో ఇలాంటి ఘటనలోనే 162 మంది చనిపోయారు. 2008 ఆగస్ట్ 3న హిమాచల్ ప్రదేశ్, బిలాస్‌పూర్ జిల్లాలోని నైనా దేవి మందిరం వద్ద ఒక పర్వతం నుంచి రాళ్లు పడుతున్నాయనే వదంతులు రావడంతో భక్తులు భయాందోళనకు గురయ్యారు. ఆ తర్వాత, తొక్కిసలాట జరగడంతో 162 మంది చనిపోయారు. 47 మంది గాయపడ్డారు. 2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్, జోధ్‌పూర్ నగరంలోని చాముండా దేవి ఆలయంలో బాంబు పెట్టారనే వదంతులలో అక్కడికి వచ్చిన భక్తుల్లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 20 మందికి పైగా చనిపోగా, 60 మందికి పైగా గాయాల పాలయ్యారు. వీరందరూ నమ్ముకున్న ఆ అమ్మవార్లు వారిని కాపాడలేదు. 2010 మార్చి 4న ఉచితంగా పంచుతున్న ఆహారం, దుస్తులు తీసుకోవడం కోసం ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ నగరంలో ఉన్న రామ్ జానకీ మందిరానికి ప్రజలు పోటెత్తారు. స్థానిక ఆధ్యాత్మిక గురువు ఒకరు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన దుస్తులు, ఆహారం పంచుతుండగా ప్రజలు నియంత్రణ కోల్పోయి తొక్కిసలాట జరిగింది. దీంతో 63 మంది చనిపోయారు.

2011 జనవరి 14న కేరళలోని ఇడుక్కి జిల్లా పుల్మేదు సమీపంలో ఒక జీప్, శబరిమలకు వెళ్లి తిరిగొస్తున్న భక్తుల్ని ఢీకొట్టింది. ఈ ఘటన తర్వాత అక్కడ చెలరేగిన తొక్కిసలాటలో 104 మంది చనిపోయారు. 40 మందికి పైగా గాయపడ్డారు. 2011 నవంబర్ 8న హరిద్వార్‌లోని హర్ కీ పౌడీ వద్ద గంగా ఘాట్‌లో జరిగిన తొక్కిసలాటలో 20 మంది చనిపోయారు. 2012 నవంబర్ 19న ఛఠ్ పూజ సందర్భంగా పట్నాలోని గంగా తీరంలో ఉన్న అదాలత్ ఘాట్‌పై నిర్మించిన తాత్కాలిక బ్రిడ్జి కూలిపోవడంతో తొక్కిసలాట జరిగింది.

# మొక్కలు నాటండి....






**అక్షర మేధ న్యూస్ వికారాబాద్ జిల్లా...** జిల్లా లో వనమహోత్సవ కార్యక్రమం లో బాగంగా అన్ని చోట్ల మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వన మహోత్సవం, మహిళా శక్తి, సీజనల్ వ్యాధులు, ఉద్యోగుల బదిలీలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత జూన్ మాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ జిల్లాలో మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారని, రాష్ట్రవ్యాప్తంగా 20 కోట్లకు పైగా మొక్కలు నాటే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, గ్రామాలకు అవసరమైన మొక్కలను, అందులో పెద్ద మొక్కలను నాటాలని, ప్రతి మొక్కను జియో టాగ్ చేయాలని సూచించారు. ఆడబిడ్డలను ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెటింగ్ కు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథకంలో భాగమని, , ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని, జిల్లా, మండల మహిళా సమాఖ్యలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని యాక్షన్ ప్లాన్ తో వర్క్ షాప్ లు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి. సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, ఆశా, ఎ.ఎన్. ఎం. సిబ్బంది క్షేత్ర స్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాలలో మందులు అందుబాటులో ఉండాలని సూచించారు. వ్యవసాయ రంగం సంబంధించి ఎరువులకు ఎలాంటి కృత్రిమ కొరత లేకుండా చూడాలని, రైతు భరోసా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు నేస్తం ప్రోగ్రాముల ద్వారా రైతులకు కావలసిన సలహాలు, నూతన సాగు విధానాలపై ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులలో పూర్తి కాని పనులను వెంటనే చేయాలని తెలిపారు. టీచర్ల బదిలీలు విజయవంతంగా జరిపిన విధంగానే ఉద్యోగుల బదిలీలు నిబంధనలను పాటిస్తూ ఈనెల 20 లోగా ముగించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో పెండింగ్ పనులను పూర్తి చేయాలనీ, సీజినల్ వ్యాదులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ,జిల్లా లో వనమహోత్సవం క్రింద మొక్కలు నాటేందుకు స్తాలాలను ఎంపిక చేయాలనీ, బదిలీల ప్రక్రియలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముస్దుకేల్లాలని అధికారులకు ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యానయాక్ , డి ఆర్ డి ఎ శ్రీనివాసులు, ఫారెస్ట్ అధికారి జ్ఞానేశ్వర్ , జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, డి ఇ ఓ రేణుకా దేవి, వ్యవసాయ అధికారి గోపాల్, డి పి ఓ జయసుధ, పంచాయత్ రాజ్ ఇ.ఇ. ఉమేష్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# వంట గ్యాస్‌తో ఈకేవైసీ లింక్.. కేంద్రం కీలక ప్రకటన..



గ్యాస్ వినియోగాదారులు ఈకేవైసీ రిజిస్ట్రర్ చేసుకోవాలని, లేదంటే సబ్సిడీ కట్ అవుతుందంటూ గత కొద్ది నెలలుగా ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటన బాగా వైరల్ అవడంతో ప్రజలు భయంతో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ కేంద్రాల వద్దకు బారులు తీరారు. మరోవైపు గ్యాస్ కంపెనీలు సైతం ఈ ప్రక్రియను ప్రారంభించడం.. గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈకేవైసీ రిజిస్టర్ చేసుకోవాలని స్పష్టం చేయడంతో.. ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ఈ క్రమంలోనే.. జనాలు గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. అయితే, ఈ అంశంపై తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చింది. ఈకేవైసీ లింకింగ్‌కు ఎలాంటి తుది గడువు విధించలేదని తేల్చి చెప్పారు.

కొన్ని గ్యాస్ కంపెనీలు తమ వినియోగదారులను ఈకేవైసీని పూర్తి చేయాలని.. ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద మాత్రమే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని చెబుతున్నాయి. దీంతో వినియోగదారులను గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కేరళ శాసనసభ ప్రతిపక్ష నేత వీడీ సతీషన్ స్పందించారు. ఇదే అంశంపై కేంద్ర మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించిన కేంద్ర మంత్రి.. ఈకేవైసీ ప్రక్రియపై క్లారిటీ ఇచ్చారు. ఈకేవైసీ రిజిస్ట్రర్‌కు ఎలాంటి చివరి తేదీ పెట్టలేదని తేల్చి చెప్పారు.

అయితే, అసలైన లబ్ధిదారులను గుర్తించేందుకు.. బోగస్ కస్టమర్లను గుర్తించేందుకే.. ఈకేవైసీ ఆధార్ లింకింగ్ ప్రక్రియను చేపడుతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. 8 నెలల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. అయితే, వినియోగదారులు ఏజెన్సీల వద్దకే వెళ్లాల్సిన పని లేదని.. ఎల్పీజీ డెలివరీ సిబ్బంది గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సమయంలోనే కస్టమర్ల వివరాలను వేరిఫై చేస్తారని చెప్పారు. వారి మొబైల్ ఫోన్లలోనే వినియోగదారుల ఆధార్ కార్డుతో గ్యాస్ బుక్ లింక్ చేస్తారని కేంద్ర మంత్రి తెలిపారు. ఒకవేళ కస్టమర్లకు అవకాశం ఉంటే.. తమ దగ్గర్లోని గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి కూడా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయొచ్చని తెలిపారు కేంద్ర మంత్రి. అంతేకాదు.. వినియోగదారులు తమ మొబైల్‌లో గ్యాస్ కంపెనీ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని సొంతంగా కేవైసీని పూర్తి చేసుకోవచ్చని తెలిపారు.. కేపి

# పాత్రికేయులకు ఇచ్చిన మాట తప్పం

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా ఉన్నారని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చిన మాటను తప్పేది లేదని రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమశాఖ మంత్రి , హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (%ఎఖజీ%) ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలతో కలిసి మంత్రి పొన్నం పాల్గొన్నారు. హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అయిన కాంగ్రెస్... ప్రజల సమస్యలు పరిష్కరించడంలో చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రభుత్వానికి , ప్రజలకు మధ్య వారధిగా మీడియా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధి, అంకితభావంతో నిర్వర్తించాలని ఆయన సూచించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి , వాటిని పరిష్కరించడంలో మీడియాది ప్రముఖ పాత్ర ఉంటుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో హెచ్.యూ.జేటో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాత్రికేయులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే న్యాయం జరుగుతుందన్నారు. అక్రెడిటేషన్, హెల్త్ కార్డ్స్ , ఇండ్ల స్థలాల సమస్యలకు త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ , ఐజేయు స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎం.ఎ. మాజీద్ , ఐజేయు కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ , హెచ్.యూ.జే కార్యదర్శి అబ్దుల్ హమీద్ షౌకత్ , ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి , తెలంగాణ చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షుడు యూసుఫ్ బాబు , వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నరేందర్ రెడ్డికి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు**

దాదాపు 35యేండ్లుగా అటు మీడియా రంగంలో, ఇటు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషిస్తున్న సీనియర్ పాత్రికేయులు, ముద్ర దినపత్రిక సంపాదకులు, ఐజేయు జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డిని ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేసి, సీనియర్ ఉర్దూ జర్నలిస్ట్ ఫైజ్ మహమ్మద్ అస్గర్ స్మారక అవార్డును మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేశారు. అలాగే ఇటీవల తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన కె.శ్రీనివాస్ రెడ్డి , టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టిన కె.విరాహత్ అలీలతో పాటు, టీయుడబ్ల్యూజే కార్యదర్శి వి.యాదగిరి , కోశాధికారి వెంకట్ రెడ్డి , కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి , హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని కిరణ్ కుమార్ , టియుడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు ఏ.రాజేష్ , అనిల్ , గౌస్ మోహినుద్దీన్ తదితరులను మంత్రి పొన్నం సన్మానించి , శుభాకాంక్షలు తెలిపారు

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్



పరీక్షల వాయిదాపై ముఖ్యమంత్రి గారివి పరిణితి లేని వ్యాఖ్యలు నాడు గ్రూప్ 2, టెట్ ఎగ్జామ్స్ పోస్ట్‌పోన్ చెయ్యాలని అభ్యర్థులు అడిగితే మద్దతు తెలపలేదా మీరు? అప్పుడు సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మీరు ఇప్పుడెందుకు సానుకూలంగా ఆలోచించడం లేదు? ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒకమాట, అధికారంలోకి వచ్చాక మరొక మాటనా? ఊసరవెల్లి కూడా మిమ్మల్ని చూసి సిగ్గుపడుతుంది విద్యార్థులు, నిరుద్యోగుల ఆశయాలతో, జీవితాలతో రాజకీయం చేసింది మీరు అధికారంలోకి వచ్చాక వారి ఆకాంక్షలను పక్కనపెట్టి, నడి రోడ్డున పడేలా చేసింది మీరు డిఎస్సీ పోస్ట్‌పోన్ చేయాలని కోరితే, అడ్డగోలుగా మాట్లాడుతున్నది మీరు ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి అభ్యర్థులు, నిరుద్యోగులపై ఇలా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం దౌర్భాగ్యం పార్టీల బలోపేతానికే విద్యార్థులను రెచ్చగొడుతున్నారు సన్నాసులు అంటున్న రేవంత్.. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా రాజకీయం కోసమే వాయిదా కోరారా? రాత్రి, పగలు కూడా లెక్కచేయకుండా అభ్యర్థులు, పోరాటం చేస్తుంటే సానుభూతి చూపాల్సింది పోయి, రాజకీయ విమర్శలు చేస్తున్నారు సమస్యకు పరిష్కారం చూపకుండా నిందలు మోపి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు మీరు వ్యవహరిస్తున్న తీరును, మీ రెండు నాల్కల ధోరణిని ప్రజలందరూ గమనిస్తున్నారు.. తప్పక బుద్ధి చెబుతారు

## వికారాబాద్ లో ధరణి హెల్ప్ డెక్స్ ఏర్పాటు చేయాలి.

వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఒక ధరణి హెల్ప్ డెక్స్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది చాలామంది ధరణిలోఎ మాడ్యూల్ లో ఎ అప్లికేషన్ ఏ ఆప్షన్ లో చేసుకోవాలో తెలియక అయోమయంలో ఉన్నట్టు తెలుస్తుంది అందుకు జిల్లా కలెక్టర్ గారు ధరణికు సంబంధించిన ఒక హెల్ప్ డెక్స్ ఏర్పాటు చేస్తే చాలామందికి ఉపయోగంలో ఉంటుంది అదేవిధంగా సరైన పద్ధతిలో చాలాన్ కట్టడానికి చాలా ఈజీగా ఉంటుంది లేకుంటే ధరణిలో చాలా సమస్యలు ఉన్నాయి ఏ సమస్య ఏ మాడ్యూల్లో కట్టాలో తెలియక చాలామంది రైతులు తప్పు కట్టుకొని నెలలు తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగినా కూడా ఉపయోగంలో లేదని తెలుస్తుంది. రోజు ఒక ఆప్షన్ వస్తుంది ధరణి లో ని ఏ మాడ్యూల్ లో చాలాన్ కట్టాలో రైతులకు ఇప్పటికీ కూడా అవగాహన రాలేదు.

## కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హెూం మంత్రి అనిత ఆగ్రహం

**కిడ్నీ రాకెట్ లో హస్తమున్న ఏ ఒక్కరిని విడిచిపెట్టరాదు**

**కిడ్నీ దానం చేస్తే 30 లక్షలు ఇస్తామంటూ ఫేస్బుక్లో ప్రకటన**

**లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం ఓ ఆస్పత్రిలో కిడ్నీ అమ్ముకున్న మధుబాబు అనే ఆటో డ్రైవర్**

**లక్ష చేతిలో పెట్టి మోసం చేసిన ఓ ఆస్పత్రి వైద్యులు**

**బాధితుడు గుంటూరు ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదు రంగంలోకి దిగిన పోలీసులు**




విజయవాడలో లోన్ యాప్ బాధితుడు కిడ్నీ అమ్ముకున్న ఘటనతో ఏపీ కిడ్నీ రాకెట్ వ్యవహారం ఇప్పుడు కలకలం రేపింది. ఈ ఘటనపై హెూం మంత్రి వంగలపూడి అనిత దృష్టి సారించారు. ఈ కిడ్నీ రాకెట్ లో హస్తమున్న ఏ ఒక్కరిని విడిచిపెట్టరాదని, వాళ్లపై కఠిన చర్యలు తీసుకొని బాధితుడు మధుబాబు కి న్యాయం చేయాలని చెప్పారు. లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం మధుబాబు అనే ఆటో డ్రైవర్ కిడ్నీ దానం చేస్తే 30 లక్షలు ఇస్తామంటూ ఫేస్బుక్లో చూసిన ప్రకటన తో కిడ్నీ దానం చేసాడు. అయితే బాధితుడికి లక్ష రూపాయలు ఇచ్చి మిగతా డబ్బులు ఇవ్వకుండా తిప్పుకోవడంతో మోసపోయానని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడు గుంటూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో విజయవాడ కేంద్రంగా సాగుతున్న కిడ్నీ రాకెట్ గుట్టు రట్టయింది గుంటూరుకు చెందిన 31 ఏళ్ల ఆటో డ్రైవర్ ఆర్థిక అవసరాలకు డబ్బు కోసం కిడ్నీని అమ్ముకున్నాడు. ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి విజయవాడలోని ఒక ఆసుపత్రి వైద్యులు అతని నుండి కిడ్నీ తీసుకున్నారు. ఆ తర్వాత డబ్బులు అడిగితే ఏడు నెలలపాటు తిప్పించుకొని తర్వాత లక్ష రూపాయలు చేతిలో పెట్టి చేతులు దులుపుకున్నారు. లోన్ యాప్ లో తీసుకున్న అప్పు చెల్లించడం కోసం కిడ్నీ అమ్ముకున్న సదరు ఆటోడ్రైవర్ లోన్ యాప్ వారి వేధింపులు భరించలేక, తన కిడ్నీ తీసుకున్నప్పటికీ తనకు డబ్బులు ఇవ్వకపోవడంతో తనకు జరిగిన మోసానికి గుంటూరు ఎస్పీని ఆశ్రయించాడు. తనను ఏజెంట్లు మోసం చేశారని, మరోవైపు లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు పాల్పడుతున్నారని కన్నీటి పర్యంతమయ్యాడు.ఇక విజయవాడలో జరిగిన కిడ్నీ రాకెట్ వ్యవహారంపై హెూం మంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ , విజయవాడ సీపీలతో ఆమె ఫోన్లో మాట్లాడారు. ఇలాంటి ఘటనలపై తక్షణం స్పందించాలన్నారు.

**అధికారులకు హెూం మంత్రి అనిత ఆదేశం**

డబ్బులు ఆశ చూపి వ్యక్తి కిడ్నీ కొట్టేసిన ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కిడ్నీ రాకెట్ ను పట్టుకోవాలని ఆదేశించారు. పోలీసులు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి నిఘా పెట్టాలని సూచించారు. బాధిత ఆటోడ్రైవర్ ఫిర్యాదు పై హెూం మంత్రి ఆదేశాలతో పోలీసులు విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## రిటైర్ మెంట్ వృత్తి కే కానీ వ్యక్తిత్వానికి కాదు

**ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డును సన్మానించిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం** : ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు షేక్. మాస్తాన్ హో ఎచ్ సి 595 ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో,ఏ అర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోంగార్డ్ ఆర్ ఐ సురేష్, హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహ్మద్ రఫీ, నాగరాజు, రవి హోంగార్డ్ ఆఫీసర్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు

# 33 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం

1. అన్వేష్ రెడ్డి: తెలంగాణ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
2. కాసుల బాలరాజు: తెలంగాణ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
3. జంగా రాఘవ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్
4. మనాల మోహన్ రెడ్డి: తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్
5. రాయన నాగేశ్వర రావు: తెలంగాణ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
6. జ్ఞానేశ్వర్ ముదిరాజ్: తెలంగాణ స్టేట్ ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీస్ కార్పొరేషన్ లిమిటెడ్
7. మెట్టు సాయి కుమార్: తెలంగాణ స్టేట్ ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్
8. ఎండీ రియాజ్: తెలంగాణ స్టేట్ గ్రంథాలయ పరిషత్
9. పోడెం వీరయ్య: తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
10. కల్వ సుజాత: తెలంగాణ స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్
11. ఆర్.గురునాథ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ పోలీస్ హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
12. ఎన్.గిరిధర్ రెడ్డి: సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ మరియు ట్రైనింగ్ ఇన్ ట్విన్ సిటీస్(సెట్విన్)
13. జనక్ ప్రసాద్: తెలంగాణ స్టేట్ మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డు
14. ఎం.విజయబాబు: తెలంగాణ స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
15. నాయుడు సత్యనారాయణ: తెలంగాణ స్టేట్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
16. అనిల్ ఎరవత్: తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
17. ఐత ప్రకాశ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్
18. మన్నే సతీశ్ కుమార్: తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
19. చల్లా నరసింహారెడ్డి: తెలంగాణ స్టేట్ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
20. కె.నరేందర్ రెడ్డి: శాతవాహన అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
21. ఇ.వెంకట్రామి రెడ్డి: కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
22. రామ్‌రెడ్డి మల్‌రెడ్డి: తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
23. పటేల్ రమేశ్ రెడ్డి: తెలంగాణ స్టేట్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
24. ఎంఏ ఫహీమా: తెలంగాణ ఫుడ్స్
25. బండారు శోభారాణి: తెలంగాణ స్టేట్ ఉమెన్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
26. ఎం.వీరయ్య: తెలంగాణ స్టేట్ వికలాంగుల కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
27. కె.శివసేనా రెడ్డి: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్
28. అలేఖ్య పుంజాల: తెలంగాణ సంగీత నాటక అకాడమీ
29. ఎన్.ప్రీతమ్: తెలంగాణ స్టేట్ షెడ్యూల్ కులాల కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
30. నూతి శ్రీకాంత్: తెలంగాణ స్టేట్ బీసీ కోఆపరేషన్ ఫైనాన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
31. బెల్లం నాయక్: తెలంగాణ స్టేట్ షెడ్యూల్ ట్రైబ్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్
32. కొట్నాక తిరుపతి: తెలంగాణ స్టేట్ గిరిజన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
33. జెరిపేతి జైపాల్: తెలంగాణ స్టేట్ మోస్ట్ బ్యాక్వార్డ్ క్లాసెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్

# పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయాలి...






**-జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి**

**అక్షర మేధ న్యూస్ వికారాబాద్ :** పోలీస్ సిబ్బంది ఎలాంటి ఒత్తిడి లేకుండా పనిచేయాలి. - జిల్లా ఎస్పీ శ్రీ కే. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో పోలీస్ అధికారులతో పరిచయ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఎస్పీ ముందుగా అధికారులు, సిబ్బందితో మాట్లాడించి వారికీ ఉన్న వృత్తి పరమైన ఇబ్బందులు, కావాల్సిన మౌళిక సదుపాయల గురించి మొదలగు విషయాల గురించి అడిగి తెల్సుకోవడం జరిగింది.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా, ప్రశాంతమైన వాతావరణం లో క్రమశిక్షణతో, ఓపికతో విధులు నిర్వర్తించాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని, అత్యవసరమైనా సమయం లో ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని, ప్రతి ఒక్కరు తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ కు జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా పనిచేయాలని, సమయపాలన మరియు క్రమశిక్షణను ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ద పెట్టాలని, ఎలాంటి చూడు అలవాట్లకు లోనుకాకుండా ఆరోగ్యంగా ఉండాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది తెలియజేసిన శాఖపరమైన పనులపైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది అని, సిబ్బంది సులువుగా పిర్యాదు చేసుకోవడానికి వీలుగా గ్రేవియన్స్ బాక్స్ ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఎస్పీ గారు తెలిపినారు.అనంతరం ఎస్పీ గారు హెడ్ క్వాటర్స్ లో ఉన్న బెల్ అఫ్ అర్మ్స్, స్టోర్ రూమ్, ఆఫీస్, ఆఫీస్, డ్యూటీ ఆఫీసర్ రూమ్ లను పరిశీలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో డీటీసీ అదనపు ఎస్పీ మురళీధర్ గారు, అంజాత్ పాషా గారు, డేవిడ్ విజయ్ కుమార్ గారు, లు, %రూ=% సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి

**యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని చెడు వ్యసనాలు, అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో అవగాహన నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యవత విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్షలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉందన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. కావున డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాదంచాలనీ సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికను, అలవాట్లను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గాని, డయల్ -100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు.




ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి వీటి నుంచి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా టోల్ ఫ్రీ నెంబర్ 1930 ను ఆశ్రయించాలి అన్నారు. జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు.. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్ర పై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ అశోక్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల అందోళన



**హైదరాబాద్ :** డీఎస్సీని వాయిదా వేయాలని ఉస్మానియా వేదికగా డీఎస్సీ అభ్యర్థులు అర్ధరాత్రి ఆందోళన నిర్వహించారు. నిన్న ప్రభుత్వం తమ సమస్యలను నెరవేర్చాలంటూ ఆందోళన చేసిన డీఎస్సీ అభ్యర్థులను అరెస్టు చేసి సిటీ కాలేజీ గ్రౌండ్ లో ఉంచారు.రాత్రి సిటీ కాలేజ్ నుండి ఉస్మానియా క్యాంపస్ వరకు అర్ధరాత్రి డీఎస్సీ అభ్యర్థులు ర్యాలీగా ఉస్మానియా యూనివర్శిటీకి చేరుకొని ఆందోళన చేపట్టారు. రాత్రి అవుతున్నా మహిళలు అని చూడకుండా.. లైట్లు లేకపోయినా అక్కడే ఉంచారు. కనీసం తాగడానికి నీళ్ళు లేక లైట్లు ఆపేయడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరి ఆందోళన పట్టించుకోని విద్యాశాఖ ప్రకటించిన విధంగా జులై 11 నుండి హాల్ టికెట్స్ రిలీజ్ చేస్తామని వెల్లడించింది. యదావిధిగా జులై 18 నుండి డి.ఎస్.సి పరీక్షలు నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులు వెల్లడించింది. దీంతో మా ఆందోళనను అధికారులు పట్టించుకోవడం లేదని, వెంటనే డీఎస్సీని 3 నెలలు వాయిదా వేయాలని అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నారు. గతంలో టెట్ ఎగ్జామ్ వ్రాసి అర్హత సాధించిన అభ్యర్థులు ఇప్పటికే ఆలస్యమైందన్నారు. కావున వెంటనే డీఎస్సీ పరీక్షలు నిర్వహించాలని వారు కోరుకుంటున్నారు. అయితే ఇప్పుడు మధ్య టెట్ లో అర్హత సాధించిన వారే వాయిదా కావాలంటున్నారు. వీరి ఆందోళనకు విద్యార్థి నాయకులెవరు మద్దతు ఇవ్వకపోవడం గమనార్హం. కానీ ప్రభుత్వం మాత్రం వందల సంఖ్యలోనే ఉద్యోగాలు ఇస్తూ వారిని నిరాశకు గురిచేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని విద్యార్థులు హెచ్చరించారు. ఇక మరోవైపు తెలంగాణలో డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని ఉద్యోగార్థులు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం నో చెబుతోంది. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. డీఎస్సీ పరీక్షలు జులై 18 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు యథావిధిగా జరుగుతాయని వెల్లడించింది. అభ్యర్థులు సాయంత్రం 5 గంటల నుంచి వెబ్సైట్లో డీఎస్సీ హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.

## మత్తు పదార్థాలు సైబర్ నేరాలపై అవగాహన




**సిద్దిపేట :** ఈ సందర్భంగా టూటౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. గంజాయి ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఒకసారి అలవాటు పడితే జీవితాలు దుర్భరంగా మారుతాయని చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు ఎవ్వరూ బానిస కావద్దని, తల్లిదండ్రుల పడుతున్న కష్టాన్ని చూసుకుంటూ చదువుకోవాలని సూచించారు. మనిషి మనుగడకు చదువు చాలా ముఖ్యమని చదువుకుంటే ఎక్కడైనా ఏ ప్రదేశం లోనైనా బతకవచ్చని తెలిపారు. మీరు ఉంటున్న ప్రదేశంలో కానీ మీకు తెలిసిన వారు కానీ ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు కానీ అమ్ముతున్నట్లుగానే తెలిస్తే వెంటనే స్కూల్ యాజమాన్యానికి లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ మధ్యకాలంలో కొరియర్ల పేరుతో సైబర్ నేరాలు జరుగుతున్నాయి వాటిపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని పేర్కొన్నారు. లోన్ యాప్,లాటరి, పార్ట్ టైమ్ జాబ్, విదేశీ ప్రయాణం, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పాన్ కార్డ్ అప్డేట్స్, ఆధార్ కార్డు లింక్, పేర్లతో సైబర్ మోసాలు, మెసేజ్ రాగానే ఆశపడి మోసపోకండి అప్రమత్తంగా ఉండండి. చాలా ముఖ్యమని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు తక్షణమే కాల్ చేసినచో అమౌంటు ఫ్రిజ్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాల మీద సైబర్ నేరస్తులు సైబర్ నేరాలు చేస్తున్నారు. నకిలీ లాటరీలు, నకిలీ ఉద్యోగ ప్రకటనలు, నకిలీ బ్యాంకు అకౌంట్ సమాచారం మరియు నకిలీ గిఫ్ట్ బాక్సులు, లోన్ యాప్ ,పార్ట్ టైమ్ జాబ్, తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభం, పింక్ వాట్సాప్ పేర్లతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మన వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడు సామాజిక మాధ్యమాలలో పంచుకోకూడదు ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇలాంటి అవకాశాల కోసం వేచి చూస్తారు కావున ఫోన్లు వాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ శ్రీజ, బాలకృష్ణ హరి అకాడమిక్ ఇంచార్జ్ సుధాకర్, విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిర్జాదీగూడ లో కాంగ్రెస్ కార్పోరేటర్ల ధర్నా

**మేడ్చల్ :** మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు కాంగ్రెస్ కార్పొరేటర్లు ధర్నా దిగారు. సమయానికి జరగవల్సిన కౌన్సిల్ సమావేశం జరపకుండా, బీఆర్ఎస్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి కి అనుగుణంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ పై కాంగ్రెస్ డిప్యూటీ మేయర్ శివ కుమార్ గౌడ్, కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపిస్తూ ఆందోళన చేపట్టారు. చివరకు ఈటెల రాజేందర్ రాకతో గొడవ సద్దుమణిగింది. తరువాత వారంతా కౌన్సిల్ మీటింగ్ లో పాల్గొన్నారు. పాలక వర్గంతో కౌన్సిల్ సమావేశంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గోన్నారు.

## ఓయూలో విద్యార్థుల అరెస్టు

**హైదరాబాద్ :** మంగళవారం రాత్రి నుండి ఓయూలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళన కొనసాగడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసారు. వారిని అరెస్టు చేసారు. ఓయూ ల్యాండ్ స్కేప్ గార్డెన్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. డీఎస్సీ ని వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని అభ్యర్థుల డిమాండ్. నిరుద్యోగుల ఓట్ల తో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు విద్యార్థులను నేడు పట్టించుకోకపోవడం విచారకరమని నినాదాలు చేసారు. ఈ నేపథ్యంలో ఓయూ లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
## బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్




**జగిత్యాల :** ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జగిత్యాల బల్దియా చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వెల్లడించారు. జిల్లా కేంద్రంలో బల్దియా కార్యాలయంలో మంళవారం బల్దియా చైర్ పర్సన్ అధ్యక్షతన" ప్రజా దర్బార్ " కార్యక్రమం నిర్వహించారు. కరెంటు స్తంభాలు, వీధిలైట్లు, డ్రైనేజీల, రోడ్డు, ఖాళీ స్థలంలో చెత్త చెదారం పలు వివిధ సమస్యలున్నాయని తెలుపగా బల్దియా చైర్ పర్సన్ కు ఫిర్యాదులు, వినతుల ద్వారా తెలుపగా బల్దియా అధికారులతో ప్రజల సమస్యలను ఆలస్యం లేకుండా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చైర్పర్సన్ ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.బల్దియా కార్యాలయంలో ప్రతి మంగళవారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజలు వార్డుల్లో నెలకొన్న సమస్యలు చేసి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ సమ్మయ్య, బల్దియా అధికారులు, అర్జీదారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ఈ నెల 11 న సీఎం చంద్రబాబు విశాఖ పర్యటన

**అనకాపల్లి :** ఈ నెల 11వ తేదీన ఉమ్మడి విశాఖ జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారయిందని హోం మంత్రి అనిత వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆమె అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్,ఎస్పీ మురళికృష్ణ,యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ, రెవెన్యూ,ఆర్ అండ్ బీ,ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గోన్నారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఈ నెల 11 తేదిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉమ్మిడి విశాఖ జిల్లాలో పర్యటిస్తారు. యస్ రాయవరం మండలం దార్లపూడి సమీపంలో పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాయిల్ ను సీఎం పరిశీలిస్తారు. పోలవరాన్ని పూర్తి చేసి, రైతాంగాన్ని ఆదుకోవాలనేది చంద్రబాబు కల. అప్పుడు,ఇప్పుడు పోలవరం ప్రాజెక్ట్ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారు. 11 తేది ఉదయం విశాఖ ఎయిర్ పోర్టు నుండి సీఎం హెలిక్యాప్టర్ లో దార్లపూడి చేరుకుంటారు. అనంతరం భోగాపురం ఎయిర్ ఫోర్టు పనులను పరిశీలిస్తారు. భోగాపురం నుండి విశాఖపట్నం చేరుకోని విశాఖలో పలు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొంటారని అన్నారు.


## బిజినెస్

### శాంసంగ్ చరిత్రలో భారీ సమ్మె!!




శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం చరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య.వేతన పెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలం కావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్ కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్క రోజు సమ్మె జరిగింది. తాజాగా జూలై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్ కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని శాంసంగ్ సెమీకండక్టర్ ప్లాంట్ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5,000 మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్ కుక్ బ్లూమ్ బర్గ్ న్యూస్ కు తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కన పెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3% వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదట చెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28,000 మందికి పైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.సెమీకండక్టర్ సిబ్బందికి ప్రథమార్ధం పనితీరు సంబంధిత బోనస్ లను ప్రకటించడం ద్వారా కార్మికుల సమ్మె ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కాని వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75% గతంలో సాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగా ఉంది.

### ఉచితంగా ఓటీటీల సబ్‌స్క్రిప్షన్.. అదిరిపోయే రీఛార్జ్ ప్లాన్




ప్రస్తుతం టెలికాం కంపెనీల మధ్య పోటీ భారీగా పెరిగింది. మరీ ముఖ్యంగా టారిఫ్ ధరలు పెంచిన తర్వాత యూజర్లను ఆకట్టుకునే క్రమంలో రకరకాల ప్లాన్స్‌ను పరిచయం చేస్తున్నాయి సంస్థలు.ఇందులో భాగంగా ఓటీటీ లవర్స్‌ను టార్గెట్ చేసుకొని కొత్త ప్లాన్స్‌ను తీసుకొస్తున్నాయి. తాజాగా ప్రముఖ టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా మంచి ప్లాన్‌తో కస్టమర్లకు అట్రాక్ట్ చేసే పనిలో పడింది. ఇంతకీ ఏంటా ప్లాన్.? దాంతో కలిగే ప్రయోజనాలు ఏంటి.? రెడ్ఎక్స్ పోస్ట్‌పెయిడ్ పేరుతో ఈ కొత్త ప్లాన్‌ను తీసుకొచ్చింది. భారతదేశంలో యూజర్లకు ఈ కొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. నిజానికి ఈ ప్లాన్ ఇంతకు ముందే అందుబాటులో ఉండగా ప్రస్తుతం పెరిగిన ఛార్జీల తర్వాత మరికొన్ని కొత్త బెనిఫిట్స్‌ను యాడ్ చేసింది. వాడాఫోన్ ఐడియా అధికారిక వెబ్‌సైట్‌లో ఈ ప్లాన్‌కు సంబంధించిన వివరాలను అందించారు. ఇదొక పోస్ట్ పెయిడ్ ప్లాన్. ఇంతులో నెలకు రూ. 1201 చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ ద్వారా యూజర్లకు అన్‌లిమిటెడ్ కాల్స్ లభిస్తాయి. అలాగే అన్‌లిమిటెడ్ డేటా పొందొచ్చు. వీటితో పాటు ప్రతీ రోజూ 100 ఉచిత ఎస్ఎమ్ఎస్‌లు అందిస్తారు. ఈ పోస్ట్ పెయిడ్ ప్లాన్‌తో ఉచితంగా ఓటీటీలను వీక్షించొచ్చు. నెట్‌ఫ్లిక్స్ బేసిక్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ ం హాట్‌స్టార్, సోనీ లివ్ ప్రీమియం, సన్ నెక్ట్స్ వంటి ఐదు ఓటిటి ప్లాట్ ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ ఉచితంగా పొందొచ్చు. యూరో కప్‌ను ఉచితంగా సోనీ లివ్‌లో చూసే అవకాశం లభిస్తుంది. వీటితోపాటు మరికొన్ని ఆఫర్లను సైతం అందిస్తున్నారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న కూరగాయల ధరలు



రుతుపవనాలు, భారీ వర్షాల కారణంగా రవాణాలో సమస్య తలెత్తి దేశంలో ద్రవ్యోల్బణం వ్యాప్తి చెందడం ప్రారంభమైంది. దేశ రాజధాని ఢిల్లీలో టమాటా ధర రూ.80 దాటగా, బెండకాయ ధర రూ.100 దాటింది.మరోవైపు కోల్‌కతా మార్కెట్‌లో కూరగాయలు, కోడిగుడ్లు, కోడి మాంసం రిటైల్ ధరలు అధికంగా ఉండడంతో సామాన్యుల కష్టాలు బాగా పెరిగాయి. కోల్‌కతాలో కూరగాయల ధరలలో ఎంత పెరుగుదల కనిపించిందో తెలుసుకుందాం. కోల్‌కతా నగరంలోని పలు మార్కెట్‌లలో కూరగాయల విక్రయదారులు మాట్లాడుతూ, టమాటా ధరలు నెల క్రితం రూ.45-50 నుండి కిలో రూ.80-100 వరకు పెరిగాయి. వంకాయలు కిలో రూ.110-140కి విక్రయిస్తున్నట్లు తెలిపారు. జూన్ ప్రారంభంలో ధరతో పోలిస్తే ఇది దాదాపు 150 శాతం పెరిగింది. కాకరకాయ, పచ్చిమిర్చి వంటి అనేక ఇతర కూరగాయల ధరలు కూడా సగటున 50 శాతం పెరిగాయి. స్థానిక మార్కెట్లలో కోడిగుడ్లు, కోడి మాంసం ధరలు 20-30 శాతం పెరిగాయి. పశ్చిమ బెంగాల్ వెండర్స్ అసోసియేషన్‌కు సంబంధించిన ఒక మూలం మీడియాలో ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుండి టమోటాలు బెంగాల్‌కు వస్తున్నాయని చెప్పారు. వేడిగాలులు, భారీ వర్షాల కారణంగా బెంగళూరు, హిమాచల్‌ప్రదేశ్ నుంచి టమాటాల సరఫరా తగ్గింది. ఉత్పత్తి కూడా దెబ్బతినడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎరువులు, రవాణా రాయితీల్లో సహాయం తగ్గించడంతో ప్రజలు ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొంటున్నారని, వాతావరణ పరిస్థితులు కూడా పరిస్థితిని మరింత దిగజార్చాయని వ్యవసాయ మంత్రి శోభందేవ్ చటోపాధ్యాయ అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మన రైతులకు నిరంతరం సహాయం చేస్తోందని తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ఛటోపాధ్యాయ అన్నారు.

# గ్రామీణాభివృద్ధి, ఉద్యోగ కల్పనపై దృష్టి!



ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై.. ఆగష్టు 12 వరకు జరగనున్నాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవలే వెల్లడించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న యూనియన్ బడ్జెట్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పన వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు. అంతే కాకుండా ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌లో నిర్ణయించిన +ఇూలో 5.1% ద్రవ్య లోటు లక్ష్యానికి కట్టుబడి ఉంటుందని, దీర్ఘకాలిక ఆర్థిక విధానానికి సంబంధించిన విస్తారమైన ప్రకటన చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన ఉంటుందని భారతదేశ ప్రధాన ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈ ఏడాది వేగంగా వృద్ధి వృద్ధి చెందుతున్నప్పటికీ.. ఉద్యోగాల కల్పనలో మాత్రమే వెనుకబడింది. రాబోయే దశాబ్దంలో 7 +ఇూ వృద్ధి కూడా ఉద్యోగ అవసరాలను పూర్తిగా తీర్చలేకపోవచ్చని ప్రముఖ ఆర్థికవేత్త సమీరన్ చక్రవర్తి ఒక నోట్‌లో తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు 80 లక్షల నుంచి 90 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుంది. నిజానికి కావాల్సిన ఉద్యోగాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని అభిప్రాయపడ్డారు. ఈ ఏడాది జరిగిన జాతీయ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. మిత్రపక్షాల సహాయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. పోస్ట్ పోల్ సర్వేలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణంగానే బీజేపీ అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయిందని వెల్లడించాయి. అంతే కాకుండా ప్రతి పక్షం కూడా దేశంలో నిరుద్యోగ సమస్య గురించి చెబుతూనే ఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్‌లో ఉద్యోగ కల్పనకు అనుగుణంగా ఉండే ప్రతిపాదనలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

# టీమిండియా డబుల్ ధమాకా..

## బుమ్రా, మంధానలకు ఐసీసీ అవార్డు




ఐసీసీ అవార్డుల్లో భారత క్రికెటర్లు డబుల్ ధమాకా మోగించారు. ఏకంగా ఇద్దరు ప్రతిష్ఠాత్మక అవార్డు కొల్లగొట్టారు. జూన్ నెలకుగానూ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఓపెనర్ స్మృతి మంధానాలు 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు గెలుపొందారు. టీ20 వలర్డ్ కప్‌లో అదరగొట్టిన బుమ్రా పురుషుల విభాగంలో రోహిత్ శర్మ, ఫజల్ హక్ ఫారూఖీలను వెనక్కి నెట్టి మరీ అవార్డును ఎగరేసుకుపోయాడు. ఇక దక్షిణాఫ్రికా పర్యటనలో సెంచరీలతో కదం తొక్కిన మంధాన మహిళల కేటగిరీలో విజేతగా నిలిచింది.

'జూన్ నెలకు ఐసీసీ అవార్డుకు ఎంపికవ్వడం చాలా సంతోషంగా ఉంది. అమెరికా, వెస్టిండీస్‌లో గడిపొచ్చాక నాకు దక్కిన ప్రత్యేక గౌరవం ఇది. ఒక జట్టుగా మేము ఎన్నో సెలబ్రేషన్స్ చేసుకున్నాం. ఈ అవార్డును సైతం జట్టు సంబురాల్లో భాగం చేస్తున్నా' అని యార్కర్ కింగ్ బుమ్రా వెల్లడించాడు. ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు కోసం మహిళల విభాగంలో మంధానకు గట్టి పోటీ ఎదురైంది. భారత వైస్ కెప్టెన్ ఇంగ్లండ్ అమ్మాయి మియా బౌచెర్, శ్రీలంక క్రికెటర్ విశ్మీ గుణరత్నేలు రేసులో నిలిచారు. కానీ, సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో వన్డేల్లో రెండు సెంచరీలు, ఏకైక టెస్టులోనూ 149 పరుగులతో మంధాన మెరిసింది. దాంతో, ఓట్ పోలింగ్‌లోనూ అభిమానులు ఆమెకే మద్దతు తెలిపారు. దాంతో, ఐసీసీ మంధానను విజేతగా ప్రకటించింది.




**టీమిండియా గెలుపు గుర్రం**

పొట్టి ప్రపంచ కప్‌లో భారత జట్టు విజయంలో బుమ్రా కీలక పాత్ర పోషించాడు. లీగ్ దశ నుంచి తన సూపర్ బౌలింగ్‌తో టీమిండియా గెలుపు గుర్రంగా మారాడు. ఇక మ్యాచ్ చేజారే పరిస్థితి వచ్చిన ఫైనల్లోనూ 18 పరుగులకే రెండు కీలక వికెట్లు తీసి వరల్డ్ క్లాస్ బౌలర్ అనిపించుకున్నాడు. ఆ మెగా టోర్నీలో 15 వికెట్లతో బుమ్రా 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు గెలుపొందాడు. దాంతో, భారత కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్‌లో అత్యధిక (17) వికెట్లు తీసిన అఫ్గనిస్థాన్ పేసర్ ఫజల్ హక్ ఫారూఖీలకు నిరాశే మిగిలింది.

## శ్రీలంకతో వన్డే సిరీస్..



మొన్నటి వరకు భారత జట్టు వెస్టిండీస్ యూఎస్ వేదికగా జరిగిన టి20 వరల్డ్ కప్ తో బిజీ బిజీగా గడిపింది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన టీమిండియా జట్టు.. అద్భుతమైన ప్రదర్శన చేసింది ఒక మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్ కు దూసుకు వెళ్లిన టీమిండియా.. ఫైనల్లో సౌత్ ఆఫ్రికాను ఓడించి టైటిల్ విజేతగా నిలవడం చేసింది. దీంతో 13 ఏళ్ల నిరీక్షణకు తరలించుతూ ఏకంగా విశ్వవిజేతగా అవతరించింది. ఇలా వరల్డ్ కప్ గెలిచిన టీమ్ ఇండియాకు అటు ఇండియా చేరుకోగానే ఘన స్వాగతం లభించింది అని చెప్పాలి. ఇకపోతే మొన్నటి వరకు వరల్డ్ కప్ మ్యాచ్ లతో బిజీబిజీగా గడిపిన టీమిండియా.. ఇక ఇప్పుడు మళ్లీ ద్వైపాక్షిక సిరీస్ లతో బిజీ కాబోతుంది అయితే టీమిండియా ఒకవైపు వరల్డ్ కప్ ఆడుతున్న సమయంలోనే ఇంకోవైపు యంగ్ టీమ్ ఇండియా జింబాబ్వే పర్యటనకు వెళ్లి.. అక్కడ టి20 సిరీస్ ఆడుతుంది. కాగా ఇక ఇప్పుడు సీనియర్లతో కూడిన టీమిండియా జట్టు వన్డే సిరీస్ ఆడేందుకు సిద్ధమైంది వచ్చే నెలలో శ్రీలంకతో మూడు మ్యాచ్లు వన్డే సిరీస్ ఆడాల్సి ఉంది అని చెప్పాలి. అయితే ఈ వన్డే సిరీస్ కు కీలక ప్లేయర్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు దూరం కాబోతున్నారు అని తెలుస్తుంది. అయితే వీరిద్దరితోపాటు అటు బుమ్రా కూడా తనకు లాంగ్ బ్రేక్ కావాలని బీసీసీఐ పెద్దలను కోరినట్లు సమాచారం ఈ సిరీస్ కి కేఎల్ రాహుల్ లేదా హార్దిక్ పాండ్యాలను కెప్టెన్గా నియమించి అవకాశం ఉంది అన్నది తెలుస్తుంది. మరోవైపు శ్రేయస్, రిషబ్ పంతులు ఇక ఈ సిరీస్ తో మళ్ళీ టీమిండియాలోకి వన్డే ఫార్మాట్ లోకి ఎంట్రీ ఇచ్చి అవకాశం ఉందట. ఇకపోతే మొన్నటికి మొన్న వరల్డ్ కప్ టైటిల్ గెలిచిన రోజే విరాట్ కోహ్లీ రోహిత్ శర్మలు టి20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ఇచ్చారు అన్న విషయం తెలిసిందే.

## స్పోర్ట్స్

### భారత జట్టుతో చేరిన ముగ్గురు స్టార్ బ్యాటర్లు



భారత్-జింబాబ్వే మధ్య 5 మ్యాచ్‌ల టీ20 క్రికెట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరిస్‌లోని తొలి మ్యాచ్‌లో జింబాబ్వేపై భారత్ ఘోర పరాజయం చవిచూసింది. రెండో మ్యాచ్‌లో టీమిండియా 100 పరుగుల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బ్యాట్స్‌మెన్ అద్భుత ప్రదర్శన చేశారు. ఇప్పుడు మూడో టీ20 మ్యాచ్‌కి ముందు టీమిండియాకు మరింత బలం పుంజుకుంది. టీ20 ప్రపంచకప్ ఛాంపియన్ టీమ్‌లో సభ్యులుగా ఉన్న శివమ్ దూబే, సంజు శాంసన్, యశస్వి జైస్వాల్ ఇప్పుడు జింబాబ్వేలో టీం ఇండియాలో చేరారు. దీంతో ప్లేయింగ్ 11ను తదుపరి మ్యాచ్‌కు ఎంపిక చేయడం కెప్టెన్‌కు, కోచ్‌కు పెద్ద తలనొప్పిగా మారింది. సిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే టీమిండియా ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. అయితే, రెండో మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. కానీ, టీమిండియా ఇప్పుడు ఎలాంటి రిస్క్ తీసుకునే స్థితిలో లేదు. అనుభవజ్ఞులైన బ్యాట్స్‌మెన్స్ సంజూ శాంసన్, యశస్వి జైస్వాల్, శివమ్ దూబేలను ప్లేయింగ్-11లో చేర్చుకోవడం జట్టు కెప్టెన్, కోచ్‌కి సవాలు ఎదురుకానుంది. ఎందుకంటే తొలి మ్యాచ్‌లో జట్టు ఓటమికి ఆటగాళ్ల అనుభవం లేకపోవడమే అతిపెద్ద కారణం. తొందరపాటు కారణంగా జట్టు చిన్న లక్ష్యాన్ని సాధించలేకపోయింది. తొలి టీ20 మ్యాచ్‌లో టీమిండియా తరపున అరంగేట్రం చేసిన రియాన్ పరాగ్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ ధ్రువ్ జురెల్‌లు జట్టుకు దూరమయ్యే అవకాశం ఉంది. తొలి మ్యాచ్‌లో ఇద్దరు ఆటగాళ్లు పేలవ ప్రదర్శన చేశారు. తద్వారా రియాన్ పరాగ్‌కు బదులుగా యశస్వి జైస్వాల్‌ను జట్టులోకి తీసుకోవచ్చు. టీమిండియా టీ20 వరల్డ్ కప్ జట్టులో యశస్వి జైస్వాల్ కూడా చేరాడు. కానీ ఆడే అవకాశం రాలేదు. అదే సమయంలో, ధృవ్ జురెల్ స్థానంలో సంజూ శాంసన్ జట్టులోకి రావడం దాదాపు ఖాయమని భావిస్తున్నారు. తొలి మ్యాచ్‌లో ధృవ్ జురెల్ భారత్ క్లిష్ట పరిస్థితుల్లోనూ 14 బంతుల్లో 6 పరుగులు మాత్రమే చేసి జట్టు ఒత్తిడిని పెంచాడు. కాబట్టి సంజూ శాంసన్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్‌గా జట్టులో చేరవచ్చు. టీ20 క్రికెట్‌లో టీమ్ఇండియాను ప్రపంచ ఛాంపియన్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషించిన శివమ్ దూబే జింబాబ్వేతో జరిగే మూడో టీ20 మ్యాచ్‌లో ప్లేయింగ్-11లో చోటు దక్కించుకునే అవకాశం ఉంది. 2024 టీ20 ప్రపంచకప్‌లో, శివమ్ దూబే భారత్ తరపున మొత్తం 8 మ్యాచ్‌లు ఆడి 133 పరుగులు చేశాడు. ప్రపంచ కప్ మొత్తంలో శివమ్ దూబే తన ఘనతను ప్రదర్శించనప్పటికీ, దక్షిణాఫ్రికాతో జరిగిన చివరి మ్యాచ్‌లో, అతను 16 బంతుల్లో 27 పరుగుల ముఖ్యమైన ఇన్నింగ్స్‌ను ఆడి జట్టు టైటిల్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.



### ఫస్ట్ సినిమాతో
# ఫుల్ క్రేజ్

తెలుగు సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన మొదటి మూవీ తోనే సూపర్ సక్సెస్‌ను, అద్భుతమైన క్రేజీ ను సంపాదించుకున్న అతి కొద్ది మంది ముద్దు గుమ్మలలో పొడుగు కాళ్ళ సుందరి ఫరియ అబ్దుల్లా ఒకరు. ఈమె జాతి రత్నాలు అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది. ఈ మూవీ మంచి విజయం అందుకోవడం ఇందులో ఈమె చిట్టి పాత్రలో నటించి తన అద్భుతమైన కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను నవ్వించడంతో ఈ సినిమా ద్వారా ఈమెకు మంచి గుర్తింపు లభించింది. ఇక ఆ తర్వాత ఈమెకు సినిమాలలో అవకాశాలు భారీగా పెరిగాయి. ఇక సినిమాలలో హీరోయిన్ అవకాశాలు మాత్రమే కాకుండా ఈమెకు ఐటెం పాత్రలలో కూడా అవకాశాలు రావడం మొదలు అయింది. అందులో భాగంగా ఈమె నాగార్జున , నాగచైతన్య హీరోలుగా రూపొందిన బంగార్రాజు సినిమాలో ఒక ఐటమ్ సాంగ్ లో కూడా నటించి తన డాన్స్ తో , అందాలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. అలాగే రవితేజ హీరో గా రూపొందిన రావణాసుర సినిమాలో ఈమె ఒక చిన్న పాత్రలో నటించింది. ఇక ఈమె ఇప్పటికే కెరియర్ ను మొదలు పెట్టి కొద్ది కాలమే అవుతున్న అంతలోనే హీరోయిన్ గాను , కీలకపాత్రలోనూ , ఐటమ్ సాంగ్ లలో కూడా నటించింది. కాకపోతే ఈమెకు జాతి రత్నాలు సినిమాతో వచ్చిన విజయం , గుర్తింపు మాత్రం వేరే సినిమాతో కూడా రాలేదు. కొన్ని రోజుల క్రితమే ఈమె అల్లరి నరేష్ హీరోగా రూపొందిన ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాతో అయిన ఈ ముద్దుగుమ్మకు సాలిడ్ విజయం అందుతుందేమో అని చాలా మంది అనుకున్నారు. కాకపోతే ఈ సినిమా కూడా ఈమెకు నిరాశనే మిగిల్చింది. మరి రాబోయే రోజుల్లో ఈ ముద్దు గుమ్మ మంచి విజయాలను అందుకొని ఫామ్ లోకి వస్తుందేమో చూడాలి.





# ప్రభాస్ స్పిరిట్ కోసం హాలీవుడ్ విలన్?


ప్రభాస్ 'కల్కి 2898ఏడీ' స్పీడ్ మామూలుగా లేదు. ఇప్పటికే వెయ్యికోట్ల మార్క్‌కు చేరవగా వచ్చేసింది. మరి ఈ వేగానికి బ్రేక్ ఎక్కడ పడుతుందో ఇప్పుడైతే ఎవరికీ క్లారిటీ లేదు. ఈ ప్రయాణంలో ఎన్ని రికార్డులు బద్దలవుతాయో కూడా చెప్పలేం. ఇప్పటికే పాన్ ఇండియా సూపర్‌స్టార్‌గా ఎదిగిన ప్రభాస్, 'కల్కి 2898ఏడీ' దెబ్బకి పాన్‌వరల్డ్ సూపర్‌స్టార్‌గా మారారని పలువురు అభిప్రాయపడుతున్నారు. అందుకేనేమో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తన 'స్పిరిట్' సినిమాను పాన్ వరల్డ్ స్థాయిలో తెరకెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. ఈ సినిమా బడ్జెట్ మూడొందల కోట్ల పైనే అని తెలుస్తున్నది. టి.సిరీస్, భద్రకాళి ప్రొడక్షన్స్ కలిసి నిర్మించనున్న ఈ పాన్ వరల్డ్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ స్టార్ విలన్ లీ డాంగ్ సిక్‌ని తీసుకునేదుకు నిర్ణయించారట. అప్పుడే ఆయనతో సంప్రదింపులు కూడా మొదలయ్యాయని సమాచారం. ట్రైన్ టూ బూసాన్, మార్వెల్ సిరీస్ ఎటర్నల్ సినిమాల ద్వారా ఈ సౌత్ కొరియన్ యాక్టర్ ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా కథ ఇంటర్నేషనల్ స్థాయిలో ఉంటుందట. అందుకే హాలీవుడ్ నటులపై దృష్టిసారించారు సందీప్‌రెడ్డి వంగా. ఇందులో ప్రభాస్ రెండు భిన్న కోణాల్లో కనిపిస్తారట. అందులో ఒకటి రఫ్ అండ్ రగ్గడ్‌గా ఉంటే.. రెండోది ట్కస్టైలిష్‌గా ఉంటుందట. ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌ఆఫీసర్‌గా కనిపిస్తారని గతంలో సందీప్‌రెడ్డి చెప్పారు. మరి ఈ రెండు గెటప్పుల్లో పోలీస్ గెటప్ దేనిదో తెలియాల్సివుంది. ఇందులో ప్రభాస్‌ది డ్యూయెల్ రోలా? లేక ఒకే పాత్రలో రెండు పార్శ్యాలుంటాయా? అనే విషయంలో కూడా క్లారిటీ రావాల్సివుంది. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా ఈ ఏడాది చివర్లో సెట్స్‌కి వెళ్లే అవకాశం ఉంది.

# మరో తెలుగు సినిమాకు దుల్కర్ సైన్

చిత్తం శివుడిపై.. భక్తి చెప్పులపై అంటూ తెలుగులో అద్భుతమైన సామెత ఒకటి ఉంది కదా..! ఇప్పుడు దుల్కర్ సల్మాన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆయన చేస్తున్నది మలయాళ లే అయినా..ఫోకస్ అంతా మన ఇండస్ట్రీపైనే ఉంది. తాజాగా మరో తెలుగు కు దుల్కర్ సైన్ చేసారని తెలుస్తుంది. మరి ఇంతకీ ఏంటా ..? దానికి దర్శకుడెవరు..? లు బాగుంటే చాలు.. ఆయన తమిళం నుంచి వచ్చాడా.. మలయాళం నుంచి వచ్చాడా అనేది అస్సలు చూడరు తెలుగు ఆడియన్స్.చిత్తం శివుడిపై.. భక్తి చెప్పులపై అంటూ తెలుగులో అద్భుతమైన సామెత ఒకటి ఉంది కదా..! ఇప్పుడు దుల్కర్ సల్మాన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆయన చేస్తున్నది మలయాళ లే అయినా.. ఫోకస్ అంతా మన ఇండస్ట్రీపైనే ఉంది. తాజాగా మరో తెలుగు కు దుల్కర్ సైన్ చేసారని తెలుస్తుంది. మరి ఇంతకీ ఏంటా ..? దానికి దర్శకుడెవరు..? లు బాగుంటే చాలు.. ఆయన తమిళం నుంచి వచ్చాడా.. మలయాళం నుంచి వచ్చాడా అనేది అస్సలు చూడరు తెలుగు ఆడియన్స్. అందుకే అప్పుడు సిద్ధార్థ్ అయినా.. ఇప్పుడు దుల్కర్ సల్మాన్ అయినా తెలుగులో ఇంతమంచి మార్కెట్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో దుల్కర్ డిమాండ్ రోజురోజుకీ పెరుగుతుంది. మహానటి, సీతా రామం లతో తెలుగు హీరో అయిపోయారు దుల్కర్ సల్మాన్. ప్రస్తుతం ఈయనతో స్ట్రెయిట్ లు చేయడానికి మన నిర్మాతలు పోటీ పడుతున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్‌లో ఇప్పటికే లక్కీ భాస్కర్ చేస్తున్నారు దుల్కర్. ఆగస్ట్‌లోనే ఈ చిత్రం విడుదల కానుంది. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ కు వెంకీ అట్లూరీ దర్శకుడు. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు లు చేసిన దుల్కర్ సల్మాన్.. ఇప్పుడు మాత్రం స్పీడ్ తగ్గించేసారు. కేవలం ఏడాదికి ఒక్క మాత్రమే చేస్తున్నారు. పైగా ఈయన ఫోకస్ అంతా ఇప్పుడు తెలుగు ఇండస్ట్రీపైనే ఉంది. లక్కీ భాస్కర్ మినహా మరే కు సైన్ చేయలేదు దుల్కర్. సెల్వమణి సెల్వరాజ్ అనే దర్శకుడితో మాత్రం కథా చర్చలు జరుగుతున్నాయి.

# బరిలో ఏకంగా అంతమంది?

తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరో లలో విక్టరీవెంకటేష్ ఒకరు. వెంకటేష్ ఇప్పటికి అనేక విజయవంతమైన సినిమాలలో హీరో గా నటించాడు. కానీ ఈ మధ్య కాలంలో మాత్రం వెంకటేష్ దగ్గర నుండి సరైన విజయం రాలేదు.మధ్యలో ఈయన నటించిన నారప్ప , దృశ్యం 2 మూవీ లకు ప్రేక్షకుల నుండి , విమర్శకుల నుండి మంచి ప్రశంసలు దక్కినప్పటికీ ఈ సినిమాలు థియేటర్ లలో కాకుండా నేరుగా ఓ టి టి లో విడుదల అయ్యాయి. ఇక ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా వెంకటేష్ "సైంధవ్" అనే మూవీ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ మూవీ లో శ్రద్ధ శ్రీ నాథ్ హీరోయిన్ గా నటించగా ... శైలేష్ కొలను ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ మూవీ విడుదలకు ముందు ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. కానీ విడుదల అయిన తర్వాత మాత్రం ఈ సినిమా ప్రేక్షకులను అంచనాలను అందుకోవడంలో విఫలం అయింది. దానితో వెంకీ కి ఈ సంవత్సరం సంక్రాంతి కి నిరాశనే మిగిలింది. ఇక ఈ సంవత్సరం సంక్రాంతి కి బాక్స్ ఆఫీస్ దగ్గర విజయాన్ని అందుకోలేకపోయినా వెంకటేష్ వచ్చే సంవత్సరం సంక్రాంతి కోసం ఇప్పటి నుండే కసరత్తు మొదలు పెట్టాడు. ప్రస్తుతం వెంకటేష్, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో హీరో గా నటిస్తున్నాడు. ఈ మూవీని వచ్చే సంవత్సరం సంక్రాంతి కానుకగా విడుదల చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే వచ్చే సంవత్సరం సంక్రాంతికి చాలా మంది సినిమాలు విడుదల కాబోతున్నాయి. అందులో మెగాస్టార్చిరంజీవి హీరోగా రూపొందుతున్న విశ్వంభర మూవీ ఒకటి. అలాగే మరికొన్ని సినిమాలు కూడా అప్పటికి సంక్రాంతి రేసులోకి వస్తాయి. మరి వాటిని తట్టుకొని ఈ సారి వెంకీ ముందు వరసలో నిలబడతాడేమో చూడాలి.







# స్టార్ హీరోయిన్ అవ్వాలంటే..

ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్, బాడీ షేమింగ్ ఉందా ఇదే విషయంపై ఎప్పుడు చర్చ జరుగుతూ ఉంది అయితే ఒకప్పుడు ఇలాంటి విషయాలపై ఎవరూ నోరు విప్పే వారు కాదు.కానీ ఈ మధ్యకాలంలో మాత్రం సోషల్ మీడియా కారణంగా ఇక ఎంతోమంది స్టార్స్ సైతం ఇండస్ట్రీలో ఉన్న క్యాస్టింగ్ కౌచ్ గురించి తమ అభిప్రాయాలను చెప్పేస్తూ ఉన్నారు. ఎంతో మంది నటీమణులు తమకు కెరియర్ తొలినాళ్లలో ఎవరైనా చేదు అనుభవాల గురించి నిర్భయంగా ఎన్నో నిజాలను బయటపెట్టేస్తూ ఉన్నారు అన్న విషయం తెలిసిందే. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సమయంలో అవకాశాలు రావాలంటే ఇక పక్కలోకి వెళ్లాల్సిందే అని అంటూ ఉంటారు. ఇంకొన్నిసార్లు అవకాశాలు రావాలంటే చిన్న చిన్న డ్రెస్సులు వేసుకొని అందాల ఆరబోత చేయాల్సిందే అని చెబుతూ ఉంటారు. అయితే చాలామంది హీరోయిన్లు ఇలా అందాల ఆడబోత చేయలేక ఎన్నో ఛాన్సులు మిస్ చేసుకున్న సందర్భాలు కూడా ఉంటాయి. ఇలాంటివి ఆయా హీరోయిన్లు చెప్పినప్పుడు అందరికీ నిజాలు తెలుస్తూ ఉంటాయి. ఇక ఈటీవలే బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మనీషా కోయిరాల కూడా ఇలాంటి ఒక షాకింగ్ విషయాన్ని సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకుంది. తన కెరియర్ ఆరంభంలో ఒక ఫోటోగ్రాఫర్ తనతో అనుచితంగా ప్రవర్తించాడు అంటూ స్టార్ హీరోయిన్ మనీషా కోయిరాల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఓ ఫోటోషూట్ కు వెళ్లాను అక్కడ ప్రముఖ ఫోటోగ్రాఫర్ నా దగ్గరికి వచ్చి టూ పీస్ బికినీ తెచ్చుకొని వేసుకోమన్నాడు అవి ధరిస్తేనే స్టార్ అవుతావు అంటూ చెప్పాడు. అయితే ఇవి కేవలం ఈత కొట్టేటప్పుడు తప్ప సినిమాలో అస్సలు వేసుకొని అని అతని మొఖం మీద చెప్పేశాను. అయితే తాను స్టార్ గా ఎదిగిన తర్వాత అతనే మళ్లీ నా ఫోటోలు తీశాడు అంటూ చెప్పుకొచ్చింది మనీషా కొయిరాలా.

PRINTER, PUBLISHER AND OWNED BY **M Surekha,** AND PRINTED AT Sidharatha PUBLICATIONS #4-1-737/4, B.T.S. Colony, Vikarabad, Vikarabad Dist., (T.S)
EDITOR : **M Surekha**. E-mail: aksharamedha@gmail.com, Cell : 9492028209, RNI REGD NO : TELTEL/202079565